


నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

ఆదివారం 13 జులై 2025 - పేజీలు 8


# మహిళలకు ఉచితబస్సు పథకంపై ఊగిసలాట..!



- ఆగస్టు 15 నుంచి అమలుపై సందేహాలు
- ఆర్థిక పరిస్థితులపై ఆర్టీసీ అధికారులతో సమీక్షలు
- ఉమ్మడి జిల్లాకా? ప్రస్తుతం ఉన్న జిల్లాకే పరిమితమా?

రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా 2025 ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ) బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేయనుంది. ఈ పథకం మహిళల సామాజిక, ఆర్థిక సాధికారతను పెంపొందించడం, వారి రవాణ స్వేచ్ఛను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఏపీఎస్ఆర్టీసీ ఇప్పటికే ఆర్థిక భారం తో ఉంది. రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చి కాపాడుతుందా లేదా అనేది స్పష్టం కావాల్సి ఉంది. ....

<u>*పల్నాడు జిల్లా ప్రతినిధి, నేటి దినపత్రిక సూర్య*</u>

2011 జనాభా లెక్కల ప్రకారం పల్నాడు జిల్లా జనాభా సుమారు 20 లక్షలు, ఇందులో మహిళల సంఖ్య దాదాపు 10 లక్షలు . 2025 నాటికి జనాభా స్వల్పంగా పెరిగి పెరిగి 23లక్షలు ఉండవచ్చు అని అంచనా ఉంది. ఏపీఎస్ఆర్టీసీ పల్నాడు జిల్లాలో 345 బస్సు,లు, హయ్యర్ బస్సులు 145 ఉన్నాయి. ఇందులో పల్లె వెలుగు బస్సులు 60-70శాతం (180-240 బస్సులు) గ్రామీణ ప్రాంతాల్లో నడుస్తాయి, గ్రామాలను పట్టణ కేంద్రాలతో

.. 3లో

## మంచి చేసేవారిని ఆశీర్వదించండి

### చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి రూ.44 లక్షలతో అభివృద్ధి పందులకు శంకుస్థాపన



**యడ్లపాడు,మేజర్ న్యూస్:** మంచి చేసేవారిని కాదని.. మిమ్మల్ని ముంచేవారిని నమ్మి గతంలో ఎంతో నష్టపోయారని, మరలా ఆ తప్పులు పునరావృతం కాకుండా ప్రజలు ఒకేమాటపై నిలిచి కూటమిప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కోరారు. కొండవీడు కోట ఘాట్ రోడ్డు నిర్మించింది చంద్రబాబేనని, కోటను పర్యాటకంగా అభివృద్ధిచేస్తే చిలకలూరిపేట నియోజకవర్గానికి మంచి పేరు ప్రఖ్యాతులు వస్తాయన్నారు. నాలుగేళ్లలో కొండవీడును మరింత అభివృద్ధి చేస్తానని ప్రత్తిపాటి చెప్పారు.

**రూ.44 లక్షలతో చేపట్టిన సీసీరోడ్లు..డ్రైన్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన ప్రత్తిపాటి**

సుపరిపాలనలో తొలి అడుగు,ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా శనివారం ఆయన లింగారావుపాలెం, కోట, సంతపేట, చెంగిజ్ ఖాన్ పేట గ్రామాల్లో పర్యటించారు. తొలుత లింగారావుపాలెంలో దాతల సహాకారంతో ఏర్పాటుచేసిన

మిగతా 3లో

## ప్రతి అడుగులో నమ్మకం

- ఇదే సుపరిపాలన సాధించిన విజయం
- అభివృద్ధి, సంక్షేమం సమానంగా పరుగులు
- రామిరెడ్డితోట లో సుపరిపాలన-మన ఎమ్మెల్యే తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ప్రతి అడుగులోనూ భరోసా ప్రతి అడుగులోనూ నమ్మకం ప్రతి అడుగులోనూ ధైర్యం.. ఇదీ గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో సుపరిపాలన-మన ఎమ్మెల్యే తొలి అడుగు కార్యక్రమం సాగుతున్న తీరు. శనివారం నగరంలోని ఐదో డివిజన్ రామిరెడ్డి తోట ప్రాంతంలో ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో సుపరిపాలన-మన ఎమ్మెల్యే తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా

మిగతా 3లో

## రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ ఎన్డీయే కూటమితోనే సాధ్యం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ లో శాంతి భద్రతల పరిరక్షణ ఎన్డీయే కూటమితోనే సాధ్యమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శనివారం 20,21వ డివిజన్ లలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పర్యటించి, ఎన్డీయే కూటమి ప్రభుత్వం అమలు చేసిన హామీలను వివరిస్తూ, రూపొందించిన కరపత్రాలని ప్రజలకు వివరించి, వారి నుండి సమస్యలను స్వీకరించారు. తొలుత దర్గాలో ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఈ రోజు గుంటూరు నల్లచెరువు,

మిగతా 3లో

# అర్హులైన వారందరూ నివేశన స్థలం కొరకు దరఖాస్తు చేసుకోవాలి తహశీల్దార్ విజయశ్రీ

**యడ్లపాడు,మేజర్ న్యూస్:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారిచే హౌసింగ్ ఫర్ ఆల్ స్కీమ్‌లో భాగంగా ఇంటి నివేశ స్థలం లేని నిరుపేదలందరూ కూడా గ్రామ సచివాలయం ద్వారా ఇంటి నివేశన స్థలము మంజూరు కొరకు అర్జీని దాఖలు పరుచుకోవాల్సిందిగా య డ్లపాడు మండల తహసీల్దార్ విజయశ్రీ ఒక ప్రకటన లో ప్రజలను కోరారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఇంటి స్థలం లేని వారు ఇంటి స్థలం కోసం అర్జితోపాటు రేషన్ కార్డు, కుటుంబ సభ్యులందరి ఆధార్ కార్డులు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలను జతపరచవలసినది గా ఆమె తెలియజేశారు.

# ఇంటర్నేషనల్ డెలిగేట్‌గా న్యాయవాది నరిశేటి ఎంపిక



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** ఇంటర్నేషనల్ డెలిగేట్ గా న్యాయవాది, సామాజిక కార్యకర్త, నరిశేటి వేణుగోపాల్ ఎంపికయ్యారు. నేపాల్ రాజధాని ఖాట్మండులో ఈనెల 18 నుండి 21వతేదీ వరకు జరగనున్న19వ ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ లాయర్స్ సెమినార్ కు హాజరు కానున్న భారతదేశ న్యాయవాదుల ప్రతినిధి బృందంలో డెలిగేట్ గా సత్తెనపల్లి న్యాయవాది, సామాజిక కార్యకర్త, నరిశేటి వేణుగోపాల్ ఎంపిక అయ్యారు. నేపాల్ రాజధాని ఖాట్మండు ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ కాన్ఫరెన్స్ హాల్ నందు జరగను న్న ఇంటర్నేషనల్ సెమినార్ లో ప్రపంచ వ్యాప్తంగా న్యాయ వ్యవస్థలో వస్తున్న మార్పులతో పాటు పలు సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలు, న్యాయవాదుల రక్షణ తదితర అంశాలపై సెమినార్లు జరిపి ఇంటర్నేషనల్ డిక్లరేషన్ కాన్ఫరెన్స్ ఆమోదించనుంది. ఇండియా నుండి డెలిగేట్‌గా నరిశేటి వేణుగోపాల్ ఎంపిక కావడం పట్ల పలువురు న్యాయవాదులు, పుర ప్రముఖులు అభినందనలు తెలుపుతూ పర్యటన విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# సత్తెనపల్లి వాసి, బెజగంకు విశిష్ట జాతీయ గౌరవ పురస్కారం



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** బెజగం రవి కుమార్ కి విశ్వ విఖ్యత నటరత్న పద్మశ్రీ నందమూరి తారక రామారావు విశిష్ట జాతీయ గౌరవ పురస్కారం ప్రధానం చేశారు. హైదరాబాదులో జరిగిన ఒక కార్యక్రమంలో వివిధ రంగాలలో ప్రావీణ్యం చూపినవారికి నటరత్న నందమూరి తారక రామారావు, మాజీ ప్రధాని పి. వి నరసింహారావు గౌరవ జాతీయ పురస్కారాలను ప్రధానం చేసారు. సత్తెనపల్లి పట్టణానికి చెందిన వర్ధమాన రంగస్థల పౌరాణిక కళాకారుడు బెజగం రవి కుమార్ కి విశ్వ విఖ్యత నటరత్న నందమూరి తారక రామారావు గౌరవ జాతీయ పురస్కారం ప్రధానం చేసారు. ఫ్లోజ్ రాజ్ కుమార్, రంగి శెట్టి రమేష్, శాంతాబాయ్ తదితరురులు రవి కుమార్ మరిన్ని పౌరాణిక పాత్రలు వేసి రెండు తెలుగు రాష్ట్రాల ప్రేక్షకులను రంజింప చేయాలని ప్రశంసించారు. సత్తెనపల్లిలోని వివిధ కళా సంస్థల అధ్యక్ష, కార్యదర్శులు రవి కుమార్‌ని అభినందించారు.

# పారిశుద్ధ్య నిర్వహణపై మంత్రి మనోహర్ ఆగ్రహం



**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి పట్టణంలో మున్సిపల్ ఖాళీ స్థలాలను రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం పరిశీలించారు. మున్సిపల్ స్థలాలు ఆక్రమణలు జరగకుండా సద్వినియోగం చేసుకునేందుకు పిల్లలకి క్రీడా ప్రాంగణంగా,వార్డు సచివాలయాలు ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బాలాజీరావు పేట, మారిస్‌పేట ప్రాంతంలో పర్యటించి కాలువలు, పారిశుద్ధ్యం పరిశీలించి, పారిశుధ్యం నిర్వహణపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఆ ప్రాంతంలో పారిశుధ్య నిర్వహణపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. మురుగు కాల్వల్లో వ్యర్థాలు పేరుకుపోవడాన్ని గుర్తించి అధికారులు, సిబ్బందిపై మండిపడ్డారు. అప్పటికప్పుడు శుభ్రపర్చాలని ఆదేశించారు. సాయంత్రం ఇదే ప్రాంతంలో తిరిగి పర్యటించి పరిశీలిస్తానని మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మెరుగుపరచాలని ఆదేశించారు. పదేపదే చెబుతున్నా పారిశుధ్య నిర్వహణ మెరుగుపడడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వెంట మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ లక్ష్మీపతి, పలువురు అధికారులు ఉన్నారు.

# పదవులకే వన్నె తెచ్చిన వ్యక్తి తాడిశెట్టి వెంకట్రావు

**గుంటూరు ఈస్ట్, మేజర్ న్యూస్ :** పదవులకే వన్నె తెచ్చిన వ్యక్తి తాడిశెట్టి వెంకట్రావు అని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్. ఖాజావలి అన్నారు. మాజీ శాసనసభ్యులు తాడిశెట్టి వెంకట్రావు 59 వ జన్మదిన వేడుకలు శనివారం మాజీ డిప్యూటీ మేయర్ తాడిశెట్టి మురళి నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఖాజావలి మాట్లాడుతూ రాజకీయాలలో కష్టపడి ఉన్నత స్థానానికి వెళ్లిన వ్యక్తి తాడిశెట్టి వెంకట్రావు అని కొని యా డారు. ఎన్ ఎస్ యు ఐ నగర అధ్యక్షులుగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన వెంకట్రావు కష్టపడి అంచలంచెలుగా ఎదిగారని ఆయన అన్నారు. ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా పనిచేసే సమయంలో విద్యార్థి సమస్యలపై రాజీలేని పోరాటాన్ని చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టి అప్పటి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యపరిచి అనేక పోరాటాలు చేశారని అన్నారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా వెంకట్రావు పనితీరుకు జాతీయ స్థాయిలోనే ప్రత్యేకమైన గుర్తింపు వచ్చిందని అందువల్లనే 2004లో అధిష్టానం గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుండి పోటీ చేసే అవకాశాన్ని వెంకట్రావుకి ఇచ్చారని ప్రజాబలాన్ని నమ్ముకున్న వెంకట్రావు ఎన్నికలలో విజయం సాధించారని తెలిపారు. శాసనసభ్యుని గా పేద బడుగు వర్గాల సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి పనిచేసి వారి హృదయాలలో స్థానాన్ని పొందారని ఖాజావలి అన్నారు. పేదలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంవిషయంలో వెంకట్రావు పలుమార్లు ఉన్నతాధికారులతో విభేదించి పేద ప్రజల పక్షాన నిలబడి ఆ సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేశారని అందువల్లనే నేటికీ గుంటూరు ప్రజలు వెంకట్రావును అభిమానిస్తున్నారని ఆయన అన్నారు. సోదరుడు వెంకట్రావు బాటలోనే మాజీ డిప్యూటీ మేయర్ తాడిశెట్టి మురళి జిల్లా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని కొని యా డారు. జన్మదినాన్ని పురస్కరించుకొని అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేకును తాడిశెట్టి మురళి కట్ చేశారు. ఈ సందర్భంగా నగరంలో అనేక ప్రాంతాలలో అన్నదానాన్ని అభిమానులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదా రాధాకృష్ణమూర్తి . ఆడపా కాశీ విశ్వనాథం. అన్నం సాయిరాం . చింతా సుబ్బారావు. సంబరాసు వాసు. ఇంకొల్లు ఈశ్వరరావు. పరస కోటేశ్వరరావు. జిల్లా మహేష్ బాబు అభిమాన సంఘం అధ్యక్షులు శ్రీనివాస్. కిషోర్. రాంబాబు. తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ ఎన్ కళాశాలలో ఘనంగా జరిగిన

# కీ.శే. నాగసరపు సుబ్బరాయ శ్రేష్టి 68వ సంస్కరణ సభ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ సుబ్బరాయ & నారాయణ కళాశాల వ్యవస్థాపక సెక్రటరీ & కరస్పాన్డెంట్ శ్రీ. నాగసరపు సుబ్బరాయ శ్రేష్టి 68వ వర్ధంతి సందర్భముగా వారి మనుమలు కళాశాల సెక్రటరీ & కరస్పాన్డెంట్, నరసరావుపేట మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా ఏర్పాటు చేసిన సంస్కరణ సభలో కళాశాల యాజమాన్యం వారు మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని సుబ్బరాయ శ్రేష్టి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళి అర్పించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంఎస్ . సుధీర్ ఒక ప్రకటనలో తెలియచేశారు. కార్యక్రమంలో నాగసరపు సుబ్బరాయ గుప్తా మాట్లాడుతూ వారి తాత కళాశాలను 1950 వ సంవత్సరంలో స్థాపించి వ్యవస్థాపక సెక్రటరీ %డ% కరస్పాన్డెంట్ గా అభివృద్ధి చేశారని, నిరంతరం శ్రీ పట్టాభి రామ స్వామి ఆలయ నిర్వహణలో వంశపారం పర్య ధర్మకర్తగా కృషి చేశారని, కర్మల సత్రం, చలివేంద్రం వంటి సేవా కేంద్రములని విజయవంతంగా నిర్వహించారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడలలో అన్ని కార్యక్రమాలు తాను నిర్వహిస్తున్నాని తెలియచేశారు కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న నరసారావుపేట శాసన సభ్యులు డా. చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ తాను కళాశాల పూర్వ విద్యార్థి నని ఎస్ ఎస్ ఎన్. కళాశాల ఎంతో మంది పేద విద్యార్థులు చదువుకున్న దేవాలయమని కొనియాడారు. విద్యార్థులందరూ సమాజసేవలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల కమిటీ అధ్యక్షులు కపలవాయి విజయ కుమార్ మాట్లాడుతూ నాగసరపు సుబ్బరాయ శ్రేష్టి జీవితం అందరికీ ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బొలిశెట్టి రామమోహన రావు , కూనిశెట్టి లక్ష్మయ్య , వక్కలగడ్డ కోటేశ్వర రావు , బత్తుల వెంకట మురళీధర రావు , తాడేపల్లి వెంకట భావన్నారాయణ , కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. పి. శ్రీనివాస సాయి పాల్గొని నాగసరపు సుబ్బరాయ శ్రేష్టి కి ఘన నివాళి అర్పించి, వారు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.

# సమాజ సేవలో దివ్వెల,చల్లా సేవలు ఆదర్శప్రాయం



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** నిరుపేదల ఆకలి తీరుస్తుండంతో పాటు ప్రజలు ఆధ్యాత్మికంగా సత్ ప్రవర్తనతో మెలుగుతూ సమాజానికి హితోదికంగా పాటుపడెలా పట్టణానికి చెందిన దివ్వెల శ్రీనివాసరావు, చల్లా రత్తయ్యల సేవలు నేటి యువతకు ఆదర్శప్రాయమని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ కొనియాడారు. శనివారం సత్తెనపల్లిలోని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్ ) జిల్లా కార్యాలయంలో సమాజ సేవ చేస్తున్న దివ్వెల శ్రీనివాస రావు, చల్లా రత్తయ్యల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆర్యవైశ్య నాయకులు, న్యాయవాదైన దివ్వెల శ్రీనివాసరావు భరతమాత అన్న ప్రసాద వితరణ ద్వారా 715 రోజుల పాటు దాతల సహకారంతో నిర్విరామంగా అన్నసంతర్పణ కొనసాగిస్తున్నారని చెప్పారు. కోవిడ్ మొదటి, రెండోసారి వచ్చినప్పుడు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పేదలకు పౌష్టికాహారం అం దించడంలో ప్రముఖ పాత్ర వహించారని కొనియాడారు. అదేవిధంగా పట్టణానికి చెందిన ప్రముఖ వ్యక్తి చల్లా రత్తయ్య వివిధ సేవా కార్యక్రమాలతో పాటుగా ప్రజలు ఆధ్యాత్మిక, భక్తి మార్గంలో పయనించేందుకు తనవంతుగా కృషి చేస్తున్నారన్నారు. ఆయన చేస్తున్న సేవకు వరసగా ప్రసిద్ధ శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయానికి మూడో పర్యాయం అధ్యక్షులుగా కొనసాగుతున్నారని తెలిపారు. ఇలా వీరిరువురు సమాజ సేవలో చేస్తున్న కృషి అభినందనీయం, ఆదర్శప్రాయులని, ఇటువంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి వారిని పార్టీ జాతీయ అధ్యక్షులు, ప్రస్తుత కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వన్, రాష్ట్ర అధ్యక్షులు చందోలు సత్యనారాయణల ప్రోత్సాహం ఎల్లవేళలా ఉంటుందన్నారు. అనంతరం ఇరువురిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు మహంకాళి వెంకట్రావ్, కారుమంచి గంగరాజు, న్యాయవాదులు గుజ్జలపూడి సురేష్ బాబు, బంకా కిషోర్, నాయకులు షేక్ మాబు వలి, సుభాని, చెవల శివరామ కృష్ణ పాల్గొన్నారు.

# పల్నాడు డిస్ట్రిక్ట్ పాస్టర్స్ ఫెలోషిప్ వారి నూతనంగా ఏకగ్రీవ ఎన్నిక

▶ **బిషప్,డాక్టర్.జయప్రకాష్**



**మాచర్ల మేజర్ న్యూస్ :** పల్నాడు డిస్ట్రిక్ట్ పాస్టర్స్ ఫెలోషిప్,వారి మాచర్ల నియోజకవర్గం,అండ్ మండలాల కమిటీ నూతనంగా ఏకగ్రీవం ఎన్నిక బిషప్,డాక్టర్.జయ ప్రకాష్ గంజికుంట,ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్,పల్నాడు డిస్టిక్ పాస్టర్స్ ఫెలోషిప్ వారి ఆధ్వర్యంలో మాచర్ల, నియోజకవర్గం, డైరెక్టర్,రెవ వేల్పుల డానియల్,అండ్ అధ్యక్షులు. రెవ. ఉప్పు తల మార్క్ అధ్యక్షతలో (సంఘ) పాస్టర్. పసల,రాజా, బ్రదర్ పాత నాగేశ్వరావు, ఆహ్వానం మేరకు మాచర్ల పట్టణంలో యేసు దీవించును ప్రార్ధన మందిరంలో. లీడర్స్ ఆత్మీయ సమావేశం ఘనముగా జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రసంగికులు. గురజాల గౌరవ అధ్యక్షులు రెవ. డాక్టర్. ఆదూరి మాణిక్యరావు,దేవుని వాక్యాన్ని అందించారు. బిషప్ జయ ప్రకాష్ మాట్లాడుతూ ఈ ఫెలోషిప్ కు సేవకుల,పట్ల ఉన్నటువంటి బాధ్యతలు తెలియజేసి. ఫెలోషిప్ గురించి కొన్ని ముఖ్యమైన విషయాలు సూచించారు. అందరూ ఐక్యంగా ఉండి ఈ ఫెలోషిప్‌నీ ముందుకి సాగించాలని కోరారు. ఈ సమావేశంలో ఫెలోషిప్ ద్వారా మాచర్ల, నియోజకవర్గం, ప్రెసిడెంట్,రెవ. ఎ. ఆహారోను,మాచర్ల టౌన్ ప్రెసిడెంట్ .రెవ. బి. టైటాస్, మాచర్ల రూరల్ ప్రెసిడెంట్, రెవ. ఎ. చిన కోటయ్య,వెల్దుర్తి ప్రెసిడెంట్, రెవ. ఎ. గురవయ్య. కారంపూడి ప్రెసిడెంట్,రెవ,ఇ, కృపారావు, రెంటచింతల ప్రెసిడెంట్ రెవ, డా!డి, ప్రభుదాస్, ఎన్నిక చేయబడ్డారు. ప్రెసిడెంట్ లందరూ గ్రీటింగ్స్ తెలియజేశారు. అందరూ కలిసి పల్నాడు డిస్ట్రిక్ట్ పాస్టర్స్ ఫెలోషిప్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్,బిషప్, జయప్రకాష్ వారి సతీమణి పాస్టరమ్మ,విజయ సుశీలని, పెద్దలు మాణిక్య రావు,నిమార్క్,ని డేనియల్, రాజాని,అభినందించి సన్మానించారు. మరియు అధ్యక్షులుని జనరల్ సెక్రెటర్లు ని ట్రెజరర్లుని జాయింట్ సెక్రెటర్లుని, నియోజకవర్గం, మరియు మండలాల వారీగా ఏకగ్రీవం ఎన్నిక చేయటం జరిగింది. నియోజకవర్గస్థాయిలో ఎంతోమంది దైవ సేవకులు విస్తృతంగా పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత బస్సు పథకంపై ఊగిసలాట..?

మొదటిపేజీ తరువాయి

అనుసంధానిస్తాయి. 30శాతం (90-120 బస్సులు) ఎక్స్‌ప్రెస్ సర్వీసులు, ప్రధాన పట్టణాలను కలుపుతా యి. హయ్యర్ బస్ సర్వీసులు (ఏసీ/వోల్వో) 4 బస్సులు మాత్ర మే ఉన్నాయి, వీటిని ఉచిత పథకంలో చేర్చడం లేదు.

**ఉచిత బస్సు సర్వీసు సద్వినియోగం**

రాష్ట్రవ్యాప్తంగా ఏపీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో రోజుకు 40 లక్షల మంది ప్రయాణిస్తారని అధికారిక అంచనా ఉంది, ఇందులో 15 లక్షలు మహిళలు ప్రయాణిస్తారు. పలనాడు జిల్లాలో 1.5 లక్షల మహిళలు ఈ సౌకర్యాన్ని ఉపయోగించవచ్చని అంచనా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థినులు, కూలీలు, చిన్న వ్యాపారులు మరియు ఉపాధి కోసం ప్రయాణించే మహిళలు ఈ పథకం ద్వారా ఎక్కువగా ప్రయోజనం పొందుతారు.

**ప్రభుత్వ విధివిధానాలు**

ప్రభుత్వం ఈ పథకానికి సంబంధించిన పూర్తి విధివిధానాలను ఇంకా అధికారికంగా విడుదల చేయలేదు. అయితే కొన్ని ముఖ్య అంశాలను తెలియజేసింది. ఆంధ్రప్రదేశ్ శాశ్వత నివాసితులైన మహిళలు మరియు ట్రాన్స్‌జెండర్ వ్యక్తులు. ఆర్థికంగా వెనుకబడినవారికి ప్రాధాన్యత ఉండవచ్చు. ఆధార్ కార్డు, చిరునామా రుజువు, ఫోటో, ఆదాయ ధృవీకరణ పత్రం వంటివి అవసరం. ప్రత్యేక బస్ పాస్ లేదా కార్డు జారీ చేయబడవచ్చు అని విశ్లేషకుల అభిప్రాయం. పల్లె వెలుగు మరియు ఎక్స్‌ప్రెస్ బస్సులకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది,

**ఆర్థిక భారం**

రాష్ట్రంలో ఏపీఎస్‌ఆర్టీసీ రోజుకు దాదాపు రూ.17 కోట్ల ఆదాయం సంపాదిస్తుంది, ఇందులో మహిళల టికెట్ల నుంచి రూ.4 కోట్లు ఆదాయం వస్తుంది. అయితే ఉచిత పథకం వల్ల రోజుకు రూ.4 కోట్ల ఆదాయ నష్టం. ఈ లెక్కన నెలకు రూ.120 కోట్లు, సంవత్సరానికి రూ.1,440 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా ఉంది. .కొన్ని నివేదికల ప్రకారం ఈ ఖర్చు రూ.1,300 నుంచి 1,650 కోట్ల వరకు ఉండవచ్చు. అదనంగా డ్రైవర్ల శిక్షణ, కొత్త బస్సుల కొనుగోలు కోసం రూ.18.2 కోట్లు కేటాయించబడ్డాయి.

**పల్నాడు జిల్లా ఖర్చు**

జిల్లాలో రోజుకు 30,000 మహిళలు ఈ సౌకర్యాన్ని ఉపయోగించవచ్చు. సగటు టికెట్ ధర రూ.30 అనుకుంటే, రోజువారీ ఖర్చు రూ.9 లక్షలు, నెలవారీ రూ.2.7 కోట్లు, సంవత్సరానికి రూ.32.4 కోట్లు. అదనపు బస్సులు మరియు సిబ్బంది నిర్వహణకు రూ.1-2 కోట్లు చేర్చితే, మొత్తం ఖర్చు రూ.34-35 కోట్లు అవుతుంది.

**ఆర్థిక ఒత్తిడి**

ఏపీఎస్‌ఆర్టీసీ ఇప్పటికే రూ.3,275 కోట్ల నష్టంతో సతమతమవుతోందని నివేదికలు వెల్లడించుచున్నాయి. , ఇందులో రూ. 2,217 కోట్ల రుణాలు మరియు రూ.1,058 కోట్ల ఉద్యోగుల బకాయిలు ఉన్నాయి. ఈ పథకం అదనపు ఆర్థిక భారాన్ని కలిగిస్తుంది. పథకం అమలు తర్వాత ఆక్యుపెన్సీ 30శాతం పెరుగుతుందని, దీనికి 2,536 అదనపు బస్సులు అవసరమని అంచనా ఉంది. పలనాడు జిల్లాకు 20-30 బస్సులు, 100నుంచి 150 సిబ్బంది అవసరం ఉంది. ఉచిత ప్రయాణం జిల్లా పరిధిలోనే వర్తిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు, ఇది కొంతమంది మహిళలకు పరిమితిగా ఉండవచ్చు అనే సందేహం కలుగుతుంది. ఆంధ్రప్రదేశ్ ఉచిత బస్సు పథకం మహిళల సాధికారతకు ఒక ప్రగతిశీల అడుగు. పల్నాడు జిల్లాలో 10 లక్షమహిళలు ఈ సౌకర్యం ద్వారా ప్రయోజనం పొందనున్నారు. రాష్ట్రానికి సంవత్సరానికి రూ.1,300-1,650 కోట్లు, పలనాడు జిల్లాకు రూ.34-35 కోట్ల ఖర్చు ఏర్పడుతుంది. అయితే ఏపీఎస్‌ఆర్టీసీ ఆర్థిక స్థిరత్వం, అదనపు బస్సులు, సిబ్బంది నియామకం మరియు స్పష్టమైన విధివిధానాలు ఈ పథకం విజయానికి కీలకం కానున్నాయి. ఈ పథకం మహిళల రవాణా స్వేచ్ఛను మెరుగుపరచడమే కాక, రాష్ట్రంలో సామాజిక సమానత్వానికి ఒక బెంచ్‌మార్క్‌గా నిలుస్తుందని చెప్పవచ్చు.

## మంచి చేసేవారిని ఆశీర్వదించండి

మొదటిపేజీ తరువాయి

మంచినీటి ప్లాంట్ ను ప్రారంభించిన ప్రత్తిపాటి రూ.13లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు, డ్రైన్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అనంతరం కోట గ్రామంలో రూ.8లక్షలతో, చెంగిజ్ ఖాన్ పేటలో రూ.23 లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు, డ్రైన్ల నిర్మాణానికి శంఖుస్థాపనచేసి, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

ఏప్రియల్ నుంచే రూ.4వేల పింఛన్ అందించిన ఘనత కూటమిప్రభుత్వానిది

ప్రభుత్వం త్వరలోనే గ్రామాల్లో ఇళ్లులేని పేదలకు ముందుగా స్థలాలు కేటాయించి, తర్వాత ఇళ్ల నిర్మాణం చేపడతుందని ప్రత్తిపాటి చెప్పారు. తల్లికి వందనం సాయం అర్హతకలిగిన ప్రతి తల్లికి అందుతుందని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. త్వరలోనే అన్నదాతాసుఖీభవ, నిరుద్యోగభృతి కూడా అమల్లోకి రానుందన్నారు. ఆగస్ట్ 15 నుంచి మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని కూడా ఆనందించవచ్చన్నారు. కూటమిప్రభుత్వం ఏర్పడింది మే నెలలో అయినా, ఏప్రియల్ నుంచే ఇచ్చిన హామీ ప్రకారం నెలకు రూ.4వేల పింఛన్ అందించిందన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలన్న లక్ష్యంతోనే చంద్రబాబు విశ్రాంతి లేకుండా పనిచేస్తున్నారని, ఆయన కష్టాన్ని ప్రజలు గుర్తించాలని ప్రత్తిపాటి సూచించారు.

**పవన్ వ్యాఖ్యలపై ప్రజలు ఆలోచన చేయాలి..**

జగన్ దెబ్బకు కుదేలైన రాష్ట్రాన్ని, సర్వం కోల్పోయిన ప్రజల్ని కాపాడాలంటే చంద్రబాబుకే సాధ్యమన్న పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై ప్రజలు కూడా ఆలోచన చేయాలన్నారు. నియోజకవర్గంలో ముఖ్యంగా యడ్లపాడు మండలంలో రోడ్లు కూడా వేయని గొప్ప చరిత్ర మాజీ అవినీతి మంత్రిదని ప్రత్తిపాటి అసహనం వ్యక్తంచేశారు. రోడ్ల నిర్మాణంలో అలసత్వాన్ని సహించేది లేదని, అధికారులు.. కాంట్రాక్టర్లు సకాలంలో పనులు పూర్తిచేయకుంటే వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరతానని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. 2014-19 మధ్య నియోజకవర్గ అభివృద్ధికి రూ.4,200కోట్లు టీడీపీ వెచ్చిందని, ప్రజలు పనిచేసేవారిని కాదని, దోచుకునేవారిని నమ్మి ఎంతో నష్టపోయారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. అమరావతి, పోలవరం పూర్తిచేసి ఆ ఫలాలు ప్రజలకు అందించాలన్నదే చంద్రబాబు జీవితాశయమని, అలాంటి నాయకుడికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, కామినేని సాయిబాబు, మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, కందిమళ్ల రఘురామారావు, పోపూరి వెంకయ్య, తోకల రాజేష్, సిలార్, దుర్గారావు, సుధీర్, ఈనాదుల భాస్కర్, ఈనాదుల ఆంజనేయులు, మాణిక్యరావు, హఫీజ్, అజర్, నూర్ తదితర గ్రామ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ ఎన్డీయే కూటమితోనే సాధ్యం

మొదటిపేజీ తరువాయి

యతిరాజా నగర్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగింది. ఈ సందర్భముగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... నల్లచెరువులో ఇంటింటికి తిరుగుతుంటే ప్రజలు తమ పాలన పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని, ఒకే ఇంట్లో 3 పిల్లలకు తల్లికి వందనం వచ్చిందని సంతోషముగా చెప్తున్నార న్నారు. అదేవిధముగా కొన్ని ప్రాంతాలలో ట్రాన్సఫార్మలు ఏర్పాటు చేయాలనీ కోరారు. నల్లచెరువు ప్రాంతంలో గంజాయి బ్యాచ్ ను కట్టడి చేశామని, గతంలో గంజాయి కట్టడికి కృషి చేశామని, అయినా కూడా కొన్ని చోట్ల గంజాయి బ్యాచ్ కి బుద్ధి రావటం లేదని, పోలిసు ఉన్నత అధికారులతో మాట్లాడి పోలీస్ పెట్రోలింగ్ పెంచుతామన్నారు. 21వ డివిజన్ లో గెలిచిన నాటి నుండి ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి కార్యక్రమాలను భారీ ఎత్తున చేపట్టి అనేకచోట్ల సిసి రోడ్లు, డ్రైన్లు మరియు కల్వర్టుల నిర్మాణ కార్యక్రమాలను చేపట్టామని, 21వ డివిజన్ ను మోడల్ డివిజన్ గా తయారు చేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు సింహాద్రి కనకాచారి, షేక్ ఇమ్రాన్, చిన్న మస్తాన్ వలి (నన్నే), కనపర్తి శ్రీనివాస్, కసుకుర్తి హనుమంతరావు, మొహమ్మద్ రఫీ, రబ్బానీ, తన్నీరు కృష్ణ, మల్లెల మూర్తి, నల్లమేకల కోటేశ్వరావు, చెన్నం సాంబశివరావు, కరిమూన్, కొల్లి అనిల్, వల్లమ్ శెట్టి వీరయ్య పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్‌లో ఘన కీర్తి చాటిన గుంటూరు

**హర్షం వ్యక్తం చేసిన కమిషనర్**

**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్:** స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డ్ సాధించిన గుంటూరు నగరపాలక సంస్థ..కమిషనర్ పులి శ్రీనివాసులు కేంద్ర ప్రభుత్వం వివిధ కేటగిరీల్లో శనివారం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులలో గుంటూరు నగరం స్థానం సాధించిందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శనివారం ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ సూపర్ లీగ్ సిటీస్ విభాగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడ, గుం టూరు, తిరుపతి నగరాలు ఎంపిక అయ్యాయన్నారు. అందులో 3 నుండి 10 లక్షల జనాభా నగరాల్లో గుంటూరు నగరం స్థానం దక్కించుకుం దన్నారు. ఈ నెల 17వ తేదీన న్యూ ఢిల్లీలోని విద్యా భవన్ లో రాష్ట్రపతి అవార్డ్ లను అందిస్తారని, జిఎంసి నుండి నగర మేయర్, కమిషనర్ అవార్డ్ స్వీకరణ చేస్తారని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో జాతీయ స్థాయిలో గుంటూరు నగరం నిలవడంలో కృషిచేసిన ప్రజారోగ్య సిబ్బంది మరియు అధికారులు, ప్రజలకు అభినందనలు తెలిపారు.

## నిర్దేశించిన సమయంలో అన్న క్యాంటీన్లో ఆహారం అందించాలి

**అధికారులకు సూచించిన కమిషనర్**



**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్ :** అన్నక్యాంటీన్లలో ప్రతి రోజు నిర్దేశిత సమయంలో ఆహారం అందించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అక్షయ పాత్ర సిబ్బందిని ఆదేశించారు. శనివారం మిర్చి యార్డ్ దగ్గరలోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలోని 7 అన్న క్యాంటీన్లలో ప్రభుత్వ నిర్దేశిత సమయానికి అనుగుణంగా ఆహారం అందించాలని, వారి సంఖ్యకు అనుగుణంగా ఇండెంట్ ఉండేలా చూడాలని అక్షయ పాత్ర సిబ్బందికి తెలిపారు. క్యాంటీన్లలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు నోడల్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. క్యాంటీన్లలో శుభ్రమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచాలన్నారు. క్యాంటీన్లలో ఆహార పదార్ధాల నాణ్యత, సూచనలను క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా తెలియచేయవచ్చని, క్యూఆర్ కోడ్ పై క్యాంటీన్ కి వచ్చే వారికి తెలియచేయాలన్నారు.

## రాష్ట్రంలో దుర్మార్గపు పాలన కొనసాగుతోంది

**వైసిపి గుంటూరు జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు విమర్శ**





**చేబ్రోలు, మేజర్ న్యూస్:** శనివారం పొన్నూరు నియోజకవర్గం చేబ్రోలు లోని పరిమి సత్యనారాయణ కళ్యాణ మండపంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ" నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో పేరుతో చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ, ఎన్నికల సమయంలో అనేక హామీలిచ్చి, అధికారం చేపట్టాక ప్రజలను మోసం చేశారని అంబటి రాంబాబు విమర్శించారు. టీడీపీ కూటమి ప్రభుత్వ తీరును ప్రజాక్షేత్రంలో ఎండగట్టేందుకు 'రీకాలింగ్ చంద్రబాబూ మేనిఫెస్టో' (చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ...) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు, పొన్నూరు నియోజకవర్గ వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, వార్డు నాయకులు అల్లం వెంకట్రామయ్య, " నియోజకవర్గ స్థాయిలో ఉన్నటు మండల పార్టీ అధ్యక్షులు , గ్రామ స్థాయి పార్టీ అధ్యక్షులు, మండల స్థాయి అన్ని విభాగాల అధ్యక్షులు, నియోజకవర్గ స్థాయి అన్ని విభాగాల అధ్యక్షులు గ్రామాల్లో ఉన్నటువంటి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## ప్రతి అడుగులో నమ్మకం

మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్యే నసీర్ ఆ ప్రాంతంలోకి అడుగు పెట్టగానే స్థానికులు అధిక సంఖ్యలో కదిలివచ్చి ఘన స్వాగతం పలికారు. పిలిస్తే పలికే నాయకుడు తమ చెంతకే రావడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో శానిటేషన్, మంచినీరు, రోడ్లు, కాలువలు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ముందుడుగు వేసి పరిష్కారానికి చర్యలు తీసుకున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. "నసీర్ అన్న.. గతంలో మా ప్రాంతంలో అడుగు పెట్టాలంటే రాజకీయ నాయకులు వెనకడుగు వేసేవారు. చిన్న చినుకుపడినా రోడ్లన్నీ మురుగుమయమయ్యేవి. ఇప్పుడు మీరు వచ్చాక మా రోడ్లు బాగుపడ్డాయి అన్నా. సీఎం చంద్రబాబు నాయుడు దయతో మా పిల్లలు కూడా మంచి బడులకు వెళు తున్నారు అన్నా"అని ఆ ప్రాంత వాసి రెండు చేతులు జోడించి ఆనందం తెలిపాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో సుపరిపాలన సాగుతుందని, ఇది మన బిడ్డల భవిష్యత్తుకు దిక్సూచి కానుందని తెలిపారు. గుంటూరు నగరంలో అభివృద్ధి, సంక్షేమం సమానంగా పరుగులు పెట్టిస్తున్నామని వెల్లడించారు. యువ నాయకులు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో మెగా టీచర్స్, పేరెంట్స్ మీట్ ద్వారా విద్యార్థుల భవితకు బంగారు బాటలు పరుస్తున్నామని తెలిపారు. దీంతోపాటు పింఛన్ల పెంపు, అన్నదాత సుఖీభవ వంటి పథకాలు ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు దోహదం చేస్తున్నాయని వెల్లడించారు. కార్యక్రమంలో ఏ పి ఐ డి సి చైర్మన్ దేగల ప్రభాకర్, డిప్యూటీ మేయర్ సజీలా, మద్దిరాల మ్యాని, కొనకళ్ల సత్యం, చిలకా వెంకటేశ్వర్లు, ఉమామహేశ్వరి, జానీ, కోటా పిచ్చిరెడ్డి, వంగర ఏడుకొండలు, సాధు దుర్గారావు, సింహాద్రి, బురుసు వెంకటేశ్వర్లు, అబ్దుల్లా, బషీర్, శివ, అశోక్, శివ కోటేశ్వరరావు, లాజర్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. చదలవాడ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డా. చదలవాడ అరవింద బాబు పట్టణంలోని స్థానిక 03వ వార్డు నందు పారి శుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. సైడ్ కాలువలోని పూడి కను తీశారు వార్డు నాయకులతో కలిసి స్థానికులతో పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు భృతి చెల్లించాలి

- 14న పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన
- ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ సుభాని



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సీఎం నారా చంద్రబాబునాయుడు వెంటనే నెరవేర్చాలనీ, నిరుద్యోగ భృతి, ఉద్యోగం – యువతకు హక్కు ఉపాధి అవకాశాలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ సుభాని డిమాండు చేశారు. సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్‌లో యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలనీ,నిరుద్యోగులకు నెలకు రూ. 3 వేల నిరుద్యోగ భృతిని వెంటనే ఇవ్వాలని,రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలనీ అన్నారు. అమరావతిని జీవనాధారంగా గుర్తించి 26 జిల్లాల యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనీ డిమాండు చేశారు. ఈ సందర్భంగా ఈ నెల 14వ తేదీ పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు నిరసన కార్యక్రమానికి అధిక సంఖ్యలో యువత పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ ఏరియా కార్యదర్శి కే. మల్లికార్జున్,లక్ష్మీపతి,వెంకటేష్, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# పులుపుల వెంకట శివయ్య వర్ధంతి సభకి ముస్తాబవుతున్న శివయ్య స్తూపం

**వినుకొండ మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా వినుకొండ స్వాతంత్ర్య సమరయోధుడు ప్రముఖ మార్క్సిస్టు మేధావి ఆంధ్ర రాష్ట్ర కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో అగ్రగణ్యుడు కామ్రేడ్ పులుపుల వెంకట శివయ్య వర్ధంతి జూలై 14వ తేదీన జరగనున్న సందర్భంగా పట్టణంలోని శివయ్య స్తూపం సెంటర్లో ఉన్న స్థూపాన్ని ఎరుపు రంగులతో అలంకరిస్తూ వర్ధంతి సభకి ముస్తాబు చేస్తున్నట్లు సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ తెలిపారు. పట్టణంలో శివయ్య భవన్లో జరిగిన సమావేశంలో వినుకొండ నియోజకవర్గ పట్టణ మహాసభలు జరుగుతున్న సందర్భంగా అదే రోజు వర్ధంతి కావడం కార్యక్రమానికి ఘనంగా నిర్వహించడం కోసం నాయకులు కార్యకర్తలు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. వినుకొండ నియోజకవర్గానికి మొట్టమొదటి కమ్యూనిస్టు శాసనసభ్యులుగా ఆ తర్వాత 1962లో మరొకసారి పేద ప్రజల మన్ననాలతో ఘనమైన విజయాన్ని సాధించిన కామ్రేడ్ పులుపుల వెంకట శివయ్య గారని ఆంధ్ర రాష్ట్ర కమ్యూనిస్టు ఉద్యమంలో రాష్ట్ర మంతట మార్క్సిస్టు బీజాలు నాటి కమ్యూనిస్టు ఉద్యమాన్ని మొలకలెత్తించారని ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర కమ్యూనిస్టు ఉద్యమంలో ఆయన వేసిన మొలకలు మహావృక్షాలై మహెూద్యమాలై భాసిల్లాయని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో దేశమంతటా నియోజకవర్గ జిల్లా రాష్ట్ర జాతీయ మహాసభలు జరుగుతున్న సందర్భంగా మన వినుకొండ పట్టణంలోని 14వ తేదీన నియోజకవర్గ మహాసభ, ఆగస్టు 7, 8 తేదీలలోపల్నాడు జిల్లా మహాసభలు జరగనున్నాయని ప్రజలందరూ కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తి కోరుకునే వారందరూ ఈ మహాసభలలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. స్థూపాన్ని పరిశీలించిన వారిలో మాజీ వైస్ చైర్మన్ సంద్రపాటి సైదా, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు, పటాన్ లాల్ ఖాన్, ఉలవలపూడి రాము, పిన్ని బోయిన వెంకటేశ్వర్లు, వూట్ల రామారావు, రాయబారం వందనం, కొప్పరపు మల్లికార్జునరావు, కొంద్రముట్ల చిన్న సుభాని, ఎం సుబ్బారావు, షేక్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్,మత్తు పదార్థాలో విద్యార్థులకు అవగాహన సదస్సు

- సత్తెనపల్లి ఎక్సైజ్ సిఐ విజయ్ కుమార్





**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** మత్తు పదార్థాలు ప్రాణాంతకం, మద్యం వద్దు – ఆరోగ్యమే ముద్దు, ఆల్కహాల్, డ్రగ్స్ సేవించడం ఆరోగ్యానికి ప్రమాదకరం... ప్రాణాంతకం... అంటూ విద్యార్థులు, అధికారులు నినాదాలు చేశారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వము, ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మద్యపానం, డ్రగ్స్ వలన కలిగే నష్టాలపై విద్యార్థుల్లో చైతన్యం కల్పించడానికి సత్తెనపల్లి కృష్ణవేణి కళాశాలో విద్యార్థులకు మద్యం, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రభావం నష్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తెనపల్లి ఎక్సైజ్ సిఐ పి. విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ డ్రగ్స్ ,మత్తు పదార్థాల వినియోగం వలన మానవ శరీరంలోని అన్ని వ్యవస్థలు దెబ్బతింటాయని ముఖ్యంగా కాలేయం, మెదడు, గుండె వంటి ప్రధాన అవయవాలు రోగగ్రస్తమవుతాయని, క్యాన్సర్ , మధుమేహం, రక్తపోటు, వంధ్యత్వం, అల్సర్లు వస్తాయని తెలియజేశారు. ఉద్రేకాలు అదుపుతప్పి కోపం, చిరాకు, అసహనం వంటి మానసిక రుగ్మతలు రావడం ఏకాగ్రత లోపించడం , నిద్రలేమి, మతిమరుపు వంటి సమస్యలు తలెత్తుతాయన్నారు. ఆర్థికంగా చితికి పోవడం వలన అప్పులు పాలు కావడం, దొంగతనాలకు పాల్పడడం, నేరాల్లో ఇరుక్కుని జైలు పాలు కావడం ఇలా అనేక శారీరక, మానసిక, సామాజిక , ఆర్థిక సమస్యలు చుట్టుముట్టి మద్యపానం చేసేవారి జీవితం నరకప్రాయం అవుతుందని తెలియజేశారు. గంజాయి వంటి డ్రగ్స్ సంబంధిత నేరాలలో గరిష్టంగా 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. కావున విద్యార్థులు మద్యానికి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు అధ్యాపకులు చెప్పే మంచి విషయాలను పాటించాలని, జీవితంలో మంచి లక్ష్యాలను ఏర్పరచుకుని విద్య ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ మద్యపానానికి, డ్రగ్స్ కు దూరంగా ఉంటామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ పి విజయ్ కుమార్, ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది, ఎస్ ఐ నాగలక్ష్మి, కానిస్టేబుల్స్ ఖాజా, ఆనంద్, శివ పాల్గొన్నారు.

# లీటర్ పాలకు రూ.10 బోనస్ ప్రకటించాలి



**తెనాలి, మేజర్ న్యూస్ :** లీటరు పాలకు పది రూపాయలు బోనస్ గా ఇవ్వాలని 70 శాతం సబ్సిడీపై దాణా మేత విత్తనాలు సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఐతానగర్ ఎర్ర బడి సెంటర్ వద్ద జరిగిన పాల రైతుల సమావేశమునకు వేజెండ్ల తబిత అధ్యక్షత వహించారు. శివసాంబి రెడ్డి మాట్లాడుతూ పాడి పంట రైతులకు రెండు కళ్ళు లాంటివని పేర్కొన్నారు. ఒకటి దెబ్బతిన్న మరొకదానిలోనైనా కుటుంబాన్ని పోషించుకోవచ్చని భరోసా గతంలో ఉండేదని ఆయన తెలిపారు. కేరళ కర్ణాటక తమిళనాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు పాటి రైతులకు ఐదు నుండి ఎనిమిది రూపాయలు బోనస్ గా ఇస్తూ పాల రైతులని ఆదుకుంటున్నాయని తెలిపారు. గత ప్రభుత్వం లీటర్కు నాలుగు రూపాయల బోనస్ ఇస్తామని చెప్పటమే గాని ఆచరణలో ఏమీ చేయలేదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం కూడా పాల రైతులని పట్టించుకోవటం లేదని ఆయన మండిపడ్డారు. ప్రతి పాడి రైతుకు మరియు డైరీ ఫార్మ్ నడుపుతున్న పాడి రైతులకు లీటరుకు పది రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తోట సరోజిని తెనాలి సుశీల మేరెమ్మ తదితరులు మాట్లాడుతూ తెనాలి ప్రాంతంలో హార్వెస్ట్ వేయడం వలన గడ్డి కోసం కృష్ణాజిల్లా బాపట్ల జిల్లా అడవుల దీవి ప్రాంతం నుంచి 20,000 ఖర్చు చేసి ఎండు గడ్డి తీసుకొచ్చుకుంటున్నామని ఆవేదన చెందారు. లక్ష రూపాయలు లేనిదే గేద దొరకటం లేదని తెలిపారు. పశువులు మందులు ధరలు ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయని పేర్కొన్నారు. 70 శాతం సబ్సిడీ రేట్లు దాణా మేత విత్తనాలు ప్రభుత్వం సరఫరా చేయాలని కోరుతూ సమావేశం తీర్మానించింది. సమావేశంలో అధ్యక్షురాలుగా కూచిపూడి శకుంతల, కార్యదర్శి గా వేజెండ్ల తబిత, ఉపాధ్యక్షురాలుగా మాన్యం పద్మ, సహాయ కార్యదర్శిగా తెనాలి నిర్మల, కోశాధికారిగా యల్లమాటి మేరీనా ఎన్నుకోవడం జరిగింది.

# ఆధార్ కార్డు మార్పునకు కొత్త రూల్స్

**– ఈ 4 డాక్యుమెంట్లు తప్పనిసరిగా ఉండాలి**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** మీరు కొత్త ఆధార్ కార్డును పొందాలనుకుంటే లేదా పాత ఆధార్‌లో పేరు, చిరునామా లేదా ఫోటోను మార్చాలనుకుంటే, ఇప్పుడు కొత్త నిబంధనలను పాటించాల్సి ఉంటుంది. 2025–26 సంవత్సరానికి ఆధార్ అప్డేట్ చేయడానికి అవసరమైన డాక్యుమెంట్ల కొత్త జాబితాను యూఐడీఏఐ విడుదల చేసింది.

**ఆధార్ కార్డ్ అప్డేట్ :**

ఆధార్ కార్డును పొందాలనుకుంటున్నారా? పాత ఆధార్‌లో పేరు, చిరునామా లేదా ఫోటోను మార్చాలనుకుంటున్నారా? కొత్త నిబంధనలను జాగ్రత్తగా చూడాలి. 2025–26 సంవత్సరానికి ఆధార్ అప్డేట్ చేయడానికి అవసరమైన డాక్యుమెంట్ల కొత్త జాబితాను యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా(యూఐడీఏఐ) విడుదల చేసింది.

పొరపాటున ఒకరి పేరు మీద రెండు లేదా అంతకంటే ఎక్కువ ఆధార్ నంబర్లను సృష్టించినట్లయితే, మొదట జారీ చేసిన ఆధార్ మాత్రమే చెల్లుబాటు అవుతుందని యూఐడీఏఐ స్పష్టం చేసింది. మిగతా అన్ని ఆధార్ నెంబర్లు రద్దవుతాయి. ఆధార్ కోసం నాలుగు డాక్యుమెంట్లు అవసరం

1. ఐడెంటిటీ ప్రూఫ్ : దీని కింద, మీరు పాస్‌పోర్ట్, పాన్ కార్డు (చెల్లుబాటు అయ్యే ఇ–పాన్ కార్డ్), ఓటర్ ఐడి కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ప్రభుత్వం /ప్రభుత్వ సంస్థ జారీ చేసిన ఫోటో గుర్తింపు కార్డు, నరేగా జాబ్ కార్డు, పెన్షనర్ గుర్తింపు కార్డు, కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం / ఎక్స్–సర్వీస్మెన్ కాంట్రిబ్యూటరీ హెల్త్ స్కీమ్ కార్డు, ట్రాన్స్జెండర్ ఐడి కార్డును డాక్యుమెంట్‌గా చూపించవచ్చు.
2. అడ్రస్ ప్రూఫ్ : విద్యుత్ / నీరు / గ్యాస్ / ల్యాండ్‌లైన్ బిల్లు (ఇది 3 నెలల కంటే తక్కువ), బ్యాంక్ పాస్‌బుక్ లేదా బ్యాంక్ స్టేట్‌మెంట్, రేషన్ కార్డు, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, అద్దె ఒప్పందం(రిజిస్టర్డ్), పెన్షన్ డాక్యుమెంట్, రాష్ట్ర/కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నివాస ధృవీకరణ పత్రాన్ని చిరునామా రుజువు కోసం ఉపయోగించవచ్చు.
3. బర్త్ సర్టిఫికేట్ : స్కూల్ మార్క్ షీట్, పాస్‌పోర్ట్, మీ పుట్టిన తేదీ రాసిన పెన్షన్ డాక్యుమెంట్, పుట్టిన తేదీతో కూడిన రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వ సర్టిఫికేట్ ఉపయోగించవచ్చు.
4. సంబంధానికి రుజువు (అవసరమైతే).

**కొత్త నిబంధనలు ఎవరికి:**

భారతీయ పౌరులు, ప్రవాస భారతీయులు (ఎన్ఆర్ఐలు), 5 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలు, దీర్ఘకాలిక వీసాలపై భారతదేశంలో నివసిస్తున్న విదేశీయులు ప్రాంతీయ కార్యాలయంలో డాక్యుమెంట్ చూపించి దరఖాస్తు చేసుకోవచ్చు. ఓసీఐ కార్డుదారులు తమ పాస్‌పోర్ట్, వీసా, పౌరసత్వ ధృవీకరణ పత్రం లేదా ఎఫ్ఆర్ఆర్ఓ నివాస అనుమతిని చూపించాలి. ఆన్‌లైన్‌లో ఉచితంగా ఆధార్ అప్ డేట్ చేసుకోండి. యూఐడీఏఐ 2026 జూన్ 14 వరకు ఉచిత ఆన్‌లైన్ ఆధార్ అప్‌డేట్స్‌ను అందుబాటులో ఉంచింది.

# పేదల ఆరోగ్యం, ఆనందమే ప్రత్తిపాటి ఫౌండేషన్‌కు ముఖ్యం : ప్రత్తిపాటి




**చిలకలూరిపేట,మేజర్ న్యూస్ :** ప్రజలకు మెరుగైన కంటివైద్యం అందించించాలన్నసదాశయంతో ప్రభుత్వం కొన్ని వైద్యసంస్థలతో కలిసి మెరుగైన వైద్యసేవలు అందిస్తోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. శంకర్ నేత్రాలయం వంటి ఆసుపత్రులు ప్రజలకు అందించే సేవల్లో ప్రభుత్వ తోడ్పాటు కూడా ఉందన్నారు. కంటి ఆపరేషన్లు చేయించుకునే ఒక్కో వ్యక్తికి ప్రభుత్వం రూ. 2వేల ఆర్థిక సాయం అందిస్తోందని ప్రత్తిపాటి చెప్పారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన 36వ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీమంత్రి, 35వ వైద్య శిబిరంలో ఆపరేషన్లు చేయించుకున్న వారికి ఉచిత కళ్లద్దాలు అందించారు. అనంతరం దండమూడి హెల్త్ ఆఫీస్ సర్వీస్ డీ. హెచ్. ఓ. ఎస్ వారు అందుబాటులోకి తీసుకొచ్చిన అధునాతన వైద్యపరీక్షల యంత్రాన్ని ప్రత్తిపాటి లాంఛనంగా ప్రారంభించారు. యంత్రంతో 42 రకాల వైద్య పరీక్షలు చేయవచ్చని, అతి తక్కువఖర్చుతోనే ప్రజలకు పరీక్షలు నిర్వహిస్తామని డీ. హెచ్. ఓ. ఎస్ డైరెక్టర్ దండమూడి అరవింద్ కుమార్, ఎమ్మెల్యే ప్రత్తిపాటికి తెలియచేశారు.

పేదల ఆరోగ్యం కోసం ప్రభుత్వం చేసే సాయంలో కొన్ని స్వచ్ఛందసంస్థలు.. దాతలు భాగస్వాములు కావడం నిజంగా అభినందనీయమన్నారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ ఇప్పటివరకు శంకర్ నేత్రాలయం, మణిపాల్, కిమ్స్, సెంటినీ వంటి వైద్యసంస్థలతో కలిసి 36 వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగిందన్నారు. కంటి వైద్యశిబిరాల నిర్వహణతోనే ప్రజలకు ఎక్కువగా మేలు జరుగుతుందన్న ప్రత్తిపాటి, కుల..మతాలకు అతీతంగా పేదలకు సేవచేసే భాగ్యం ఫౌండేషన్‌కు దక్కడం గొప్ప విషయమన్నారు. ఇకపై ఫౌండేషన్ నిర్వాహకులు ప్రతి 3 నెలలకు ఒక వైద్య శిబిరం నిర్వహిస్తారని ప్రత్తిపాటి చెప్పారు. త్వరలోనే టీటీడీ ఆధ్వర్యంలోని బర్డ్ ఆసుపత్రితో కలిసి ఉచిత కీళ్లమార్పిడి చికిత్సలు కూడా చేయబోతున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ జగదీశ్ నేత్రత్వంలోని బృందం పేదలకు మోకాళ్ల సంబంధిత వైద్యసేవలు అందిస్తుందన్నారు. అరవింద్ కుమార్ 42 రకాల వైద్యపరీక్షలు చేసే యంత్రాన్ని ప్రజలకోసం అందుబాటులోకి తీసుకొచ్చారని, రూ. 700 లకే అన్నిరకాల వైద్యపరీక్షలు చేయించుకోవచ్చన్నారు. 42 వైద్యపరీక్షల సమాచారం కేవలం 20 నిమిషాల్లోనే రోగుల ఫోన్లకు అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రజల ఆరోగ్యపరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని ప్రత్తిపాటి చెప్పారు.

ప్రజల ఆరోగ్యమే మాకు ముఖ్యమనే నాయకుడు మీకు దొరకడం నిజంగా పేట ప్రజల అదృష్టమని, మేం తయారు చేసిన మిషన్ గురించి చెప్పిన వెంటనే ప్రత్తిపాటి సంతోషించారని డీ. హెచ్. ఓ. ఎస్ డైరెక్టర్ అరవింద్ కుమార్ తెలిపారు. అలాంటి మిషన్లు మరిన్ని తయారుచేసి గ్రామీణ ప్రజలకు ఉచితంగా వైద్యపరీక్షలు చేయాలని ప్రత్తిపాటి చెప్పడం చాలా సంతోషం కలిగించిందని అరవింద్ కుమార్ చెప్పారు. కార్యక్రమంలో శంకర్ ఆసుపత్రి శ్రీనివాసరావు, డాక్టర్ సుధీర్, మాజీ ఎమ్మెల్యే కందిమళ్ళ జయమ్మ, డాక్టర్ ముద్దన రమేష్, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, జవ్వాజి మధన్, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి కందుల రమణ, కంచర్ల శ్రీనివాసరావు, మారెళ్ళ అప్పారావు, పట్టణ సిఐ రమేష్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేట మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే డా. చదలవాడ

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట మండలం పరిధిలోని చిన్నతురకపాలెం మరియు గోనెపూడి గ్రామాలలో శుక్రవారం రాత్రి మండల నాయకుల ఆధ్వర్యంలో సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమనికి నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేను గ్రామ నాయకులు మండలం నాయకులు ఘనంగా ఆహ్వానిచారు గ్రామా నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజలతో ఆప్యాయంగా పలకరిస్తూ కరపత్రాలను అందించి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను వివరించారు గ్రామంలోని సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏడాదిగా రాష్ట్రం అంత ప్రశాంతంగా ఉందనిన్నారు ప్రజలు అంత సంతోషంగా ఉన్నారని ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా ప్రగతి పదంలో తీసుకువెళ్తున్నారని నియోజకవర్గంలో నాయకులు కార్యకర్తలు ధైర్యంగా గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమలని వివరించాలని కోరారు విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ విద్య వ్యవస్థలో అనేక మార్పులు తీసుకువచ్చారాని ఇంట్లో ఉన్న పిల్లలంత చదువుకోవాలనే దృఢ సంకల్పంతో చదువుకునే ఎంత మంది పిల్లలు ఉంటే అంత మంది పిల్లలకు తల్లికి వందనం అందించారాని ప్రభుత్వ పాఠశాలలు ఎంతో సుందరంగా తీర్చిదిద్దారానిన్నారు నియోజకవర్గంలో కుల మత రాజకీయలకు అతీతంగా అభివృద్ధి చేసి చూపుతానని నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటాననిన్నారు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలు తీసుకొని పరిష్కరించేందుకు ప్రజా వేదిక పల్లెనిద్ర స్వచ్ఛఆంధ్ర సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమలను చేస్తున్నామని తెలిపారు అదేవిదంగా



త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రైతులకు వ్యవసాయం చేసుకునేందుకు ఆర్థిక సహాయలను అందించనున్నారని రాష్ట్టన్ని అగ్రస్థానంలో ఉంచేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంతో కృషి చేస్తున్నారనిన్నారు ఈ కార్యక్రమంలో నరసరావుపేట మండలం కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# వెల్దుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్

▸ సమస్యలపై స్పందించిన జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :**

మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్దుర్తి మండలంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలు, సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. వినతులు పరిశీలించిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వాటిని తక్షణమే సంబంధిత శాఖల అధికారులకు అప్పగించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా విద్యుత్, తాగునీరు, రహదారి, పింఛన్లు, రేషన్ వంటి అంశాలపై వచ్చిన ప్రజల ఫిర్యాదులను గమనించి, వాటిపై తక్షణ స్పందన అవసరమని స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని, ఎప్పటికప్పుడు ప్రజల మధ్య ఉండి వారి బాధలను తెలుసుకొని పరిష్కరించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా అధికారులు నిష్కలంకంగా విధులను నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా పలువురు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై ప్రజల సమస్యలు అందరితో చర్చించారు. ప్రజాదర్బార్‌కు పెద్ద ఎత్తున హాజరైన ప్రజలు ఎమ్మెల్యే జూలకంటి ఆనందరెడ్డి స్పందనకు అభినందనలు తెలియజేశారు.

# గంజాయి నిషేధానికి చర్యలు తీసుకోండి : మంత్రి మనోహర్

**తెనాలి, మేజర్ న్యూస్ :**

తెనాలి ప్రాంతాన్ని గంజాయి రహిత ప్రాంతంగా మార్చాలని పోలీసు అధికారులను మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. తెనాలిలోని తన కార్యాలయంలో ఆయన పోలీసు ఉన్నతాధికారులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. తెనాలి ప్రాంతం లో గంజాయి నివారణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలపట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. రూరల్ ప్రాంతాల్లో గంజాయి నిర్మూలనపై మరింత దృష్టి సారించాలని ఆయన ఆదేశించినట్లు సమాచారం. గంజాయి పూర్తిగా నిషేధించాల్సిందేనని స్పష్టం చేశారు. గంజాయి అమ్మినా, సేవించిన కఠిన చర్యలు తీసుకుని వారిపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. రౌడీషీటర్లపై నిరంతరం నిఘా ఉంచాలని అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే ఉపేక్షించకుండా అణచివేయాలని ఆదేశించారు. పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని కోరారు. న్యాయం కోసం పోలీస్టేషన్ కు వచ్చే వారికి తగిన న్యాయం చేయాలని తమ సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. సమావేశంలో డీఎస్పీ బి జనార్ధనరావు, సిఐ లు మల్లికార్జునరావు, రాములు నాయక్, రమేష్ బాబు, ఉమేష్, పలువురు ఎస్ ఐ లు ఉన్నారు.



# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేసే ప్రాంతాలు

**చిలకలూరిపేట,మేజర్ న్యూస్ :** పురుషోత్తమపట్నం విద్యుత్ సబ్ స్టేషన్ మరమత్తుల కారణంగా పట్టణంలోని పలు ప్రాంతాలలో ఆదివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ డీఈఈ ఆర్ అశోక్ కుమార్ తెలిపారు. పట్టణంలోని సుగాలికాలనీ, భావనారుషినగర్, పండరీపురం లోని 8,9 లైన్లలో సంబంధిత వేళల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

# నేడు రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెంటినియల్ ప్రమాణ స్వీకారం

**గుంటూరు, మేజర్ న్యూస్:** రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెంటినీయల్ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షులుగా డా. ఆతుకూరి వీర, కార్యదర్శిగా చెన్న సంతోష్‌కుమార్, ట్రెజరర్‌గా కోటా మురళీకృష్ణ నియమితులైనారు. కార్యక్రమం గుంటూరు నగరం జెకెసి కళాశాల రోడ్డులోని శ్రీ మౌర్య కన్వెన్షన్‌లో జరగనుంది. ముఖ్యఅతిథిగా జిల్లా గవర్నర్ 2026-27 ఉదయ్ పిలాని హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు.

# ఈనెల 15న దుగ్గిరాల మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్ డైరెక్టర్‌ల నియామకాలు




**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మార్కెట్ యాడ్ చైర్మన్ ,వైస్ చైర్మన్ డైరెక్టర్‌ల నియామకాలు ఈ నెల 15న కొలువు తీరనున్నట్లు తెలుస్తుంది. ఈ మేరకు దుగ్గిరాల మార్కెట్ యార్డులో నియామకాలకు సంబంధించి డైరెక్టర్ల పేర్లను పరిశీలన చేసినట్లు తెలిసింది. దుగ్గిరాల యార్డ్ చైర్మన్‌గా ఉన్న ఝాన్సీ రాణి, వైస్ చైర్మన్ గా సి. రవి కిషోర్ జనసేన , పెద కొండూరు ,డైరెక్టర్లుగా కొంగర జోగేంద్ర. ప్రసాద్ బిజెపి దుగ్గిరాల, బి .నాగరాజు, తుమ్మపూడి, లోకం శివకృష్ణ చిలువూరు, నక్కబోయిన విజయ్ కుమారి. ఈ.మనియ లవర్తి అంకమయ్య, శృంగారపురం ,నారిసెట్టి రోజా జనసేన ఈ,మని, కే. జస్వంత్ ,రేవేంద్రపాడు ,యార్లగడ్డ సౌజన్య ,మంచికలపూడి ,తాడిబోయిన, పార్వతి, చుక్కపల్లి వారి పాలెం , షేక్ . అరీఫా, పెనుమూలి, ప్రసంగి గాయత్రి గొడవర్రు ,బాణావత్ శ్రీను నాయక్ , దుగ్గిరాల , కొండూరు కిరణ్ పెదపాలెం లు డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టనున్నారు.

# 17న జరిగే కిసాన్ మేళా ఏర్పాట్లను పరిశీలించిన : ఎమ్మెల్యే యరపతినేని



**దాచేపల్లి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా, రైతులకు అందుబాటులో ఉండేలా గురజాల నియోజకవర్గంలో మొట్టమొదటిసారిగా గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ నెల 17న నడికుడి వ్యవసాయ మార్కెట్ యార్డు నందు సుమారు 3000 మంది రైతులతో ఏర్పాటు చేసే కిసాన్ మేళా కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు శనివారం పరిశీలించారు. వ్యవసాయ శాఖ డిపార్ట్మెంట్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు సలహాలు జారీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని రైతు కష్టాల్లో ఉంటే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని రైతును ఆదుకోవడంలో ఉత్తమంతుడు నారా చంద్రబాబు నాయుడు ముందుంటారని, మన గురజాల నియోజకవర్గ స్థాయిలో ఈ నెల 17న కిసాన్ మేళా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు కలెక్టర్ అరుణ్ బాబు, శాస్త్రవేత్తలు పాల్గొంటారని తెలిపారు. రైతులందరూ కిసాన్ మేళాలో పాల్గొని వ్యవసాయ రంగానికి సంబంధించిన పలు సూచనలు సలహాలు పాటించి అధిక దిగుబడితో రైతులు పంటలు పండించాలని, రైతే రాజు, రైతు బాగుంటేనే ఆంధ్రప్రదేశ్ ఉంటుందని , అదేవిధంగా సుమారు 50 డిపార్ట్మెట్ల నుంచి 50 స్టాల్స్ ను ఏర్పాటు చేసి రైతులకు అన్ని సేవలను అందించడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందని నియోజకవర్గ ప్రజలు అవకాశాన్ని సద్దిన పరుచుకోవాలని కోరారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతులకు ఇవ్వాల్సిన పవర్ స్ప్రేర్స్ ట్రాక్టర్స్ పనిముట్లు ఇవ్వకుండా రైతులకు అన్యాయం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని, అతనికి అభివృద్ధి తెలియదని, సైకో పాలన చేశాడని, మిరపకోరు లాంటివారు వైసిపి నేతలని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పులుకూరి కాంతారావు , బెల్లంకొండ బద్రి, అక్కినపల్లి బాలయ్య , తంగేళ్ల శ్రీనివాసరావు , పగడాల భాస్కరరావు , సొసైటీ నారాయణ, నర్రా పుల్లయ్య, నెల్లూరి రామకోటయ్య , వేముల వినోద్ రెడ్డి, చిలుముల దుర్గారావు , ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## రోటరీ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** రోటరీక్లబ్ ఆఫ్ పండరీపురం ఆధ్వర్యంలో గర్భిణీలకు సామూహిక సీమంతాలు కార్యక్రమం శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రోటరీ జిల్లా గవర్నర్ ఎస్వీ రాంప్రసాద్ పాల్గొన్నారు. ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ లావు సుష్మ గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవాహన కల్పించారు. ఆహార నియమాల గురించి వివరించారు. క్లబ్ అధ్యక్షులు బోనం వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి దోరడ్ల మనోజ్‌కుమార్, సభ్యులు లంకా ఆదినారాయణ రెడ్డి, మోహన్, నాగేశ్వరరావు, చెంచుపున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ తాడిబోయిన వెంకటేశ్వరరావు యాదవ్ వర్ధంతి వేడుకలు





**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాడి బోయిన వెంకటేశ్వరరావు యాదవ్ వర్ధంతి వేడుకలను దుగ్గిరాలలోని ఎంపీపీ స్కూల్ నార్త్ యాదవపాలెంలో శనివారం కుమారుడు తాడిబోయిన రామస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వెంకటేశ్వరరావువర్ధంతిని పురస్కరించుకొని దుగ్గిరాల లోగల ఎంపీపీ స్కూల్ నార్త్ యాదవపాలెంలో గల విద్యార్థిని విద్యార్థులకు నోటుబుక్స్ స్టేషనరీ. పంపిణీ చేశారు. చింతలపూడి ఎంపీపీ స్కూల్‌కు ఎస్ మోడల్ చైర్స్ అందజేశారు. దుగ్గిరాల గ్రామ పంచాయతీలో గల పారిశుధ్య కార్మికులకు మంచినీళ్లు బాటిల్స్‌ను పంపిణీ చేశారు . వర్షాకాలంలో వచ్చే వ్యాధులు నివారణ చర్యలపై అవగాహన కరపత్రాలు ముద్రించి విడుదల చేశారు . ఈ సందర్భంగా పాల్గొన్న పలువురు మాట్లాడుతూ స్వర్గీయ వెంకటేశ్వర రావు యాదవ్ కాంగ్రెస్ పార్టీలో చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ వెంకటేశ్వరరావు, కె. నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి స్థలాల కోసం దరఖాస్తు చేసుకోండి

▸ **తహశీల్దార్**

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :**
నరసరావుపేట మండల పరిధిలోని ప్రజలకు ఇంటి స్థలాల కోసం దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ వేణుగోపాల్ చెప్పారు. పురపాలక సంఘ కార్యాలయం పరిధి, మండలంలోని గ్రామాలకు చెందిన అర్హులైన వారు సమీప గ్రామ, వార్డు సచివాలయాల్లో తమ అర్జీలను అందజేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇంటి నివేశన స్థలాల కేటాయింపు జరుగుతుందని తహశీల్దార్ తెలిపారు.

## సూపర్ సిక్స్ అమలుపై ప్రభుత్వం దృష్టి

**గుంటూరు, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు సుపరిపాలనలో సంవత్సరకాలం పూర్తిచేసుకుని సూపర్ సిక్స్ పథకాల అమలు దిశగా ప్రభుత్వం దృష్టి సాధిస్తున్నట్లు ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. శనివారం "తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా గుంటూరు రూరల్ మండలం లోని జొన్నలగడ్డ, గొర్ల వారి పాలెం, తోక వారి పాలెం, మల్లవరం, దాసుపాలెం, చిన్న పలకలూరు, తురకపాలెం గ్రామాలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రభుత్వం ద్వారా అమలవుతున్న కార్యక్రమాల్ని ప్రజలకు వివరిస్తూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్తిపాడు నియోజకవర్గంలో తాగునీరు, రైతులకు సకాలంలో కాలువల ద్వారా నిరంతరం, పొగాకు మార్కెట్ ద్వారా కొనుగోలు చేయటం, రైతులకు సకాలంలో ఎరువులు లాంటి రైతు అభ్యున్నతి దేంగా పనిచేస్తుందని చెప్పారు. ప్రభుత్వ పథకాలు తల్లికి వందనం, పెన్షన్ 4000 రూపాయలు మొదటి తేదీన ఇవ్వటం, మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన, రాబోయే రోజుల్లో మహిళలకు ఉచిత పసుపు ప్రయాణం, అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకి 20 వేల రూపాయలు అందజేయడం, ఇలాంటి అన్ని పథకాల ద్వారా పేదవారి అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కల్లూరు శ్రీనివాసరావు. రాష్ట్ర



తెలుగు రైతు మీడియా కోఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వరరావు, బురదగుంట వెంకట్రావు, తెల్ల మేకల రమేష్, కొర్ల మండల యువత అధ్యక్షులు యదల గణేష్ పొన్నగంటి శ్రీనివాసరావు, అహ్మద్, తోట సింహాద్రి, పొన్నగంటి శంకర్, ఏడుకొండలు, గ్రామ పార్టీ అధ్యక్షులు నల్లపనేని నాగేశ్వరరావు, నల్లగొర్ల గంగయ్య, చాతరాసుపల్లి పూర్ణ, తోట రాంబాబు, ఆలా వెంకటేశ్వర్లు, నాగరాజు, సురేష్ , గోవిందరాజులు, తెల్ల మేకల శ్రీనివాసరావు, సుబ్బయ్య, అన్ని గ్రామాల కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అమలుకు నోచుకోని ప్లాస్టిక్ నిషేదం

▸ **చిన్న వ్యాపారులే టార్గెట్**

**చిలకలూరిపేట, మేజర్‌న్యూస్ :** పాలిథిన్ కవర్ల నిషేదం పక్కాగా అమలు చేస్తామని మున్సిపల్ అధికారులు ప్రకటన చేయడం, అనంతరం కొంతకాలం దాడులు నిర్వహించటం, ఆ తర్వాత ఆ విషయం వదిలివేయడం చిలకలూరిపేట మున్సిపాలిటీ పరిధిలో ఏటా జరిగే తంతే. అయితే పర్యావరణ పరిరక్షణ విషయంలో అప్రమత్తంగా వ్యవహరించకపోతే భావి తరాలకు శాపంగా మారే అవకాశం ఉంది.

**పెనుభూతంగా మారుతున్న ప్లాస్టిక్ :**
రోజురోజుకి ప్లాస్టిక్ పెను భూతం అవుతోంది. ఉదయం లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకు ప్లాస్టిక్ కూడా ప్రతి ఒక్కరి జీవితంలో ఓ భాగమైపోయింది. పాలు, కూరగాయలు, టిఫిన్, భోజనం ఏది తేవాలి అన్న ప్లాస్టిక్ కవర్లు కావాల్సిందే.. ప్లాస్టిక్ లేనిదే ఏది తెచ్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. ప్లాస్టిక్ పై నిషేదం విధించినా.. ఎన్ని చర్యలు చేపట్టినా లాభం లేకుండా పోతోంది. గ్రామాల నుంచి నగరాల వరకు అంతా ప్లాస్టిక్ మయం అయి పోయింది. చెత్తకుండీలు, మురుగుకాల్వల దగ్గర ఎక్కడ పడితే అక్కడ వాడిన కవర్లను పారేస్తున్నారు. ప్లాస్టిక్‌ను తగలబెట్టడం వల్ల దాని నుంచి వెలువడే టాక్సిన్ యమ డేంజర్‌గా మారుతోంది. ఆరోగ్యం పై ప్రభావాన్ని చూపుతోంది. వాటిని పశువులు తినడం వల్ల ఆరోగ్య సమ స్యలు ఎదురవుతున్నాయి.





**చిన్న వ్యాపారులే టార్గెట్ :**
ప్లాస్టిక్ నిషేధంపై గతంలో లెక్కలేనన్నిసార్లు అధికారులు ప్రకటనలు చేసినా క్షేత్రస్థాయిలో ఆ నిర్ణయం బుట్టదాఖ లయ్యేది. అధికారులు నామమాత్రం తనిఖీలు చేయడం, అరకొర జరిమానాలు వేసి చేతులు దులుపేసుకోవడం సర్వసాధారణంగా మారింది. పట్టణంలో ప్లాస్టిక్ వ్యర్థాలు కుప్పలు తెప్పలుగా పేరుకుపోతున్నాయి. పాలిథిన్ కవర్లు తిని జంతువులు చనిపోయిన సందర్భాలు ఉన్నాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు నీటి ప్రవాహానికి అడ్డు తగులుతున్నాయి. దీంతో మురుగు నీరు రోడ్డుపై వస్తోంది. ప్లాస్టిక్ వ్యర్థాలతో కాల్వల్లో పేరుకు పోయి ప్రమాదాలకు హేతువుగా మారుతుంది. ప్లాస్టిక్ నిషేదం అనగానే అధికారులు వెంటనే చిన్న వ్యాపారులపై దాడులు నిర్వహించటం గతం నుంచి కొనసాగుతున్న విధానమే. కాని పాలిథిన్ కవర్లు, నిషేదిత ప్లాస్టిక్ వస్తువుల తయారీల గౌడన్లపై అధికారులు ఇంత వరకు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవని చిరువ్యాపారులు ఆరోపిస్తు న్నారు. రైతుబజార్లు, కూరగాయల దుకాణాలు, కిరణా షాపులు, మాంసంకొట్లు, టిఫిన్ బడ్డీలు, పండ్ల దుకాణాల్లో ఎక్కడ చూసినా పాలిథిన్ కవర్లు, ప్లాస్టిక్ కప్పులు ప్రస్పు టంగా కన్పిస్తున్నాయి. పట్టణ పరిధిలో ప్రతిరోజు దాదాపు వందల టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోంది. అందులో ప్లాస్టిక్ వ్యర్థాలే ఎక్కువశాతం ప్లాస్టిక్ వ్యర్థాలే ఉండటం పరిస్తితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఇకనైనా అధికారులు చిత్తశు ద్ధితో పాలిధిన్ నిషేదానికి కృషి చేయాల్సిన అవసరం ఉంది.

## నల్లపాడు పోలీసులకు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అభినందనలు

**గుంటూరు జిల్లా క్రైం, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా, నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల చోటుచేసుకున్న చైన్ స్నాచింగ్, ద్విచక్ర వాహనాల దొంగతనాలు, హత్య కేసులు, ఇతర దొంగతనాల కేసులను విజయవంతంగా చేధించి, నిందితులను అరెస్టు చేసిన నల్లపాడు సీఐ శ్రీ వంశీధర్ నేతృత్వంలోని నేర పరిశోధన బృందాన్ని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు.
ఈ సందర్భంగా వారి సేవలను గుర్తించి ప్రశంసా పత్రాలను అందజేశారు. బాధితులకు న్యాయం చేయడం కోసం అహర్నిశలు శ్రమిస్తూ నేరాల దర్యాప్తులో విశేష కృషి చేసిన సీఐ వంశీధర్ తో పాటు ఎస్సై నారాయణ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు, కానిస్టేబుళ్లు మస్తాన్, భిక్షు నాయక్, సాంబశివరావు, వెంకటేశ్వర్లు సేవలను ఎస్పీ కొనియాడారు.
కార్యక్రమంలో సౌత్ డీఎస్పీ జి. భానోదయ, నల్లపాడు సీఐ వంశీధర్ ఇతర పోలీస్



అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్రీ హెల్డ్ భూముల వ్యవహారంలో ప్రభుత్వం కీలక నిర్ణయం

**గుంటూరు, మేజర్ న్యూస్:** ఫ్రీ హెల్డ్ భూముల వ్యవహారంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఏడాది కాలంగా ఈ భూముల విషయంలో ప్రభుత్వ నిర్ణయం కోసం వేచి చూస్తుండగా..
తాజా నిర్ణయం ఆసక్తి కరంగా మారుతోంది. వీటి రిజిస్ట్రేషన్లకు అనుమతి కోసం అనేక మంది నిరీక్షిస్తున్నారు. కాగా, ఇప్పుడు ప్రభుత్వం వాటి రిజిస్ట్రేషన్లపై నిషేధాన్ని మరో రెండు నెలలు పాటు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. దీనిపై రైతులు, ఇతరులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.
ఫ్రీ హోల్డ్ భూముల వ్యవహారం ఆగస్టు, సెప్టెంబరు నాటికి ఈ సమస్యను కొలిక్కితెస్తామని రెవిన్యూ అధికారులు చెబుతున్నారు. దసరా నుంచి ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇస్తామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా ఫ్రీ హోల్డ్‌పై ఎటూ తేల్చకుండా కాలం గడిపేస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల నిర్వహించిన సమీక్షలో ఫ్రీ హోల్డ్ భూముల వివాదం పరిష్కరించాలని ఆదేశించారు. ఈ భూములకు అర్హులు ఎవరైనా.. ఏ పార్టీ వారు ఉన్నా.. అర్హులను న్యాయం చేయాలని సూచించారు.

**అమరావతిలో ఏం జరుగుతోంది – తాజా నిర్ణయంతో :**
అసైనీలు భూమిపై పొజిషన్‌లో ఉన్నవి, పక్కా అసైన్‌మెంట్ రికార్డులు కలిగి ఉండి 20 ఏళ్లు గడువు దాటిన వాటిని రాజకీయాలతో సంబంధం లేకుండా ఫ్రీ హోల్డ్ చేయాలని ముఖ్యమంత్రి స్పష్టంచేశారు. అసైన్‌మెంట్ రికార్డులు లేని భూములు, కలెక్టర్ ఉత్తర్వులు లేనివి, జీవో 596కి విరుద్ధంగా ఉన్నవి, అధిక విస్తీర్ణం క్లెయిమ్ చేసేవి, అసలైన అసైనీలు భూమిపై పొజిషన్‌లో లేనివి, ఇతరులు క్లెయిమ్ చేసే భూములు, అభ్యంతరాలున్న పోరంబోకు భూములు, 20 ఏళ్ల గడువు దాటని అసైన్డ్ భూములకు ఫ్రీ హోల్డ్ వద్దని స్పష్టంగా ఆదేశించారు. కాగా, ఇప్పుడు ఏపీ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలతో మరో రెండు నెలలు నిషేధం కొనసాగనుంది.

# మాదకద్రవ్యాలు దుర్వినియోగం అక్రమ రవాణా చట్టం పై విద్యార్థులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన ఎక్సైజ్ శ్రీనివాసరావు

**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ పట్టణంలో శనివారం రోజు నిర్వహించిన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్దేశించిన కేర్ కార్యక్రమం లోభాగంగా వినుకొండ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బంది కలసి వినుకొండ టౌన్‌లోని కృష్ణ వేణి జూనియర్ కాలేజీ నందు విద్యార్థులతో మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేకంగా విద్యార్దులనుద్దేసించి ఉపన్యసించారు. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు చట్టపరమైన చర్యలు, శిక్షలు డ్రగ్స్ వ్యసనము నుండి ఎలా బయట పడాలి, యువత కొత్త పరిచయాలు వలన చెడు వ్యసనాలకు బానిసై డ్రగ్స్ సేవించుట మొదలు పెట్టి తుదకు వాటికి బానిసై ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారని వారిలో డ్రగ్స్ వ్యతిరేకంగా చైతన్యం కలిగించి నారు. గంజాయి, హెరాయిన్, కొకైన్ లాంటివి డ్రగ్స్ రవాణా చేసినా అమ్మినా సేవించినా వాటిని కలిగి ఉన్న చట్ట ప్రకారంనుప్స్ యాక్ట్ ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని మరియు డ్రగ్స్ కేసులో ఒక్కసారి పట్టు బడితే పట్టుబడి ఎక్సైజ్ పోలీసు రికార్డ్స్ లో పేరు నమోదయ్యి భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరని, పాస్ పోర్ట్, వీసాల వంటివి రావని, సమాజంలో గౌరవం కోల్పోతారని అన్నారు. డ్రగ్స్ వలన వాటిని అమ్మిన వ్యాపారులకు మాత్రమే లాభమని, సేవించిన వారికి తీవ్ర నష్టమని, కావున విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలు మీ దరి చేరకుండా స్మార్ట్ గా వ్యవరించాలని, ఎట్టిపరిస్థితుల్లో డ్రగ్స్ వాడటం అలవాటు చేయరాదని సూచించారు. యువత ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకోని బంగారు జీవితాన్ని నిర్మించుకోవాలని సూచించారు. ఎవరైనా డ్రగ్ అడిక్షన్ నుండి బయట పడాలంటే వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం,



డి–అడిక్షన్ సెంటర్లో కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేయటం వంటివి చేస్తామని తెలిపారు. ఎవరైనా గంజాయి మరియు మాదకద్రవ్యాలు ఉన్నట్లు సమాచారం పోలీసులకు అందిస్తే వారికి తగిన నగదు బహుమతి ఇవ్వబడుతుందని, , సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి జూనియర్ కాలేజీ ప్రిసిపల్ M.V. ఆంజనేయులు మరియు వైస్ ప్రిన్సిపాల్ సుబ్బారావు మరియు వినుకొండ ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం వలన కలిగే దుష్ఫలితాలు గురించి ఈపూరులో కేర్ ప్రోగ్రాం

- గుంటూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్





**ఈపూరు మేజర్ న్యూస్ :** డాక్టర్.కె.శ్రీనివాసులు , గుంటూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమీషనర్ ఎమ్. రవి కుమార్ రెడ్డి మరియు పల్నాడు జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్ కె. మణికంఠ ఆదేశాలు మేరకు ఈరోజు ఈపూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ ఆధ్వర్యంలో మద్యపానం, నాటుసారాయి, కల్తీ కల్లు, గంజాయి మరియు డ్రగ్స్ వలన కలిగే దుష్ఫలితాల గురించి CARE (కమిటీ ఫర్ ఆల్కహాల్ అవేర్నెస్ అండ్ రెస్పాన్సివ్ ఎడ్యుకేషన్) కార్యక్రమంలొ భాగంగా అవగాహనా కార్యక్రమంను ఈపూరులో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వినుకొండ కారంపూడి రహదారి వెంబడి "మానవహారం"గా ఏర్పడి మద్యపానం, నాటుసారాయి మరియు డ్రగ్స్ కు వ్యతిరేకంగా నినాదాలు చేసి తమ సంఘీభావం తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గంజాయి తదితర మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఎక్సైజు సంబంధిత నేరములు గురించి సమాచారం వున్న యడల తెలియపరిచవలసిందని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈపూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పట్టణంలో నిరసన ర్యాలీ

- **సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి**

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పరిసరాలను శుభ్రం చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పుతున్న మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్య వైఖరి అవలంభించడం ఏ మాత్రం సరికాదని ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ సిలార్ మసూద్ అన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ విభాగం కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు కొన్నినెలలుగా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయినా ప్రయోజనం లేకపోవడంతో యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు దశలవారీ ఆందోళన కార్యక్రమంలో భాగంగా శనివారం నరసరావుపేట పట్టణంలో ప్రధాన వీధుల్లో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిలార్ మసూద్ మాట్లాడుతూ పలు మార్లు తమ యూనియన్ నాయకులు సమస్యలు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకుపోయినా పరిష్కారానికి నిర్దిష్టమైన హామీలు ఇవ్వలేదన్నారు. ఇంజినీరింగ్ కార్మికులకు జిఓ 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని, షరతులు లేకుండా కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. గత సమ్మెకాలపు ఒప్పందాలకు జిఓలు జారీ చేసి,62 ఏళ్లకు వయోపరిమితి పెంపు,గ్రాట్యూటీ అమలు చేయాలన్నారు.మున్సిపల్ కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికుల సమ్మెతో పారిశుధ్య నిర్వహణ, ఇతర మున్సిపల్ సేవలకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని ఈ నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, ప్రభుత్వం త్వరగా సమస్యను




పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రజలు కార్మికుల సమ్మెకు సహకరించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మున్సిపల్ కార్మికుల వేతనాల పెంపుకు సహకరించాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు.మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం కార్మికులు షేక్ చిన్న, అల్లాబక్షు, సోమశేఖర్, కుంచాల శ్రీను, బాలాజీ సింగ్, బత్తుల శ్రీను, కిరణ్ కుమార్, మురళి, సామ్రాజ్యం, వెంకట్, వాసు, షేక్ ఖాదర్ , షేక్ గౌస్, మాలిక్, సురేష్, రంగనాయకులు, కోటేశ్వరావు, షేక్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు....

# నివేశన స్థలం కోరకు ధరఖాస్తులు చేసుకోండి : తహసీల్దార్లు

**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా చేపడుతున్న "అందరికీ గృహాలు" కార్యక్రమంలో భాగంగా ఇల్లు/ఇంటి స్థలము లేని పేదలకు గ్రామిణ ప్రాంతంలో 3 సెంట్లు, పట్టణ ప్రాంతంలో 2 సెంట్లు ఇంటి స్థల పట్టాలను పంపిణీ చేయుటకు నిర్ణయిం చినారు... కావున వినుకొండ పట్టణం మరియు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో ఇంటి స్థలం లేని పేదలందరూ మీ దగ్గరలో గల సచివాలయంలో ఇంటి స్థలము కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఐదు మండలాల తహశీల్దార్లు సురేష్, సుధాకర్, నళిని, రమేష్, అర్జున్ నాయక్ తెలిపారు.



# 16వ రోజ్‌గార్ మేళా ప్రారంభం

- **దేశవ్యాప్తంగా 47 ప్రదేశాల్లో ప్రారంభం**
- **51,000 కంటే ఎక్కువ నియామక లేఖలు పంపిణీ**

**గుంటూరు, మేజర్ న్యూస్ :**

గుంటూరు డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీమతి సుదేష్ణ సేన్ గుంటూరులో కొత్త నియామక పత్రాలను అందజేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని గుంటూరు, సికింద్రాబాద్, గుంతకల్‌తో సహా 47 ప్రదేశాలలో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా జాతీయ స్థాయిలో 16వ రోజ్‌గార్ మేళాను ప్రారంభించారు, ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంలో కొత్తగా చేరిన వారికి 51,000 నియామక లేఖలు పంపిణీ చేశారు.

గుంటూరు డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ సుదేష్ణ సేన్, రోజ్‌గార్ మేళా కింద కేంద్ర ప్రభుత్వంలోకి కొత్తగా ఎంపికైన 76 మంది ఉద్యోగులకు శనివారం గుంటూరు రైల్వే స్టేషన్ (పశ్చిమ వైపు)లోని రైల్ మహల్‌లో రైల్వేలు మరియు ఇతర కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలకు సంబంధించిన ఇతర సీనియర్ అధికారుల సమక్షంలో నియామక పత్రాలను అందజేశారు.

నియామకాలను పొందిన వారిని ఉద్దేశించి ప్రధానమంత్రి మాట్లాడుతూ, భారత ప్రభుత్వంలోని వివిధ విభాగాలలో ఈ యువతకు కొత్త బాధ్యతల ప్రారంభం ఈరోజు అని నొక్కి చెప్పారు. వివిధ విభాగాలలో తమ సేవలను ప్రారంభించినందుకు యువకులను ఆయన అభినందించారు, విభిన్న పాత్రలు ఉన్నప్పటికీ, వారి ఉమ్మడి లక్ష్యం "పౌరుడు ముందు" అనే సూత్రం ద్వారా మార్గనిర్దేశం చేయబడిన జాతీయ సేవ అని నొక్కి చెప్పారు.

భారతదేశ జనాభా , ప్రజాస్వామ్య పునాదుల సాటిలేని బలాలను ప్రధానమంత్రి నొక్కి చెప్పారు. ప్రపంచంలోనే అతి పెద్ద యువ జనాభా మరియు అతి పెద్ద ప్రజాస్వామ్యం కలిగిన భారతదేశం దేశీయంగా, ప్రపంచ వేదికపై భవిష్యత్తును రూపొందించే ప్రత్యేక సామర్థ్యాన్ని కలిగి ఉందని ఆయన నొక్కి చెప్పారు.

ఈ విస్తారమైన యువశక్తి భారతదేశానికి అత్యంత గొప్ప రాజధాని అని, ఈ మూలధనాన్ని దీర్ఘకాలిక శ్రేయస్సుకు ఉత్ప్రేరకంగా మార్చేందుకు ప్రభుత్వం దృఢంగా కృషి చేస్తోందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. 21వ శతాబ్దంలో ఉద్యోగాల స్వభావం వేగంగా పరివర్తన చెందుతోందని ప్రధానమంత్రి నొక్కిచెప్పారు. ఆవిష్కరణలు, స్టార్టప్‌లు మరియు




పరిశోధనల ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, భారతదేశంలో పెరుగుతున్న పర్యావరణ వ్యవస్థ యువత పెద్ద కలలు కనేలా చేస్తుందని ఆయన అన్నారు. యువత ఆశయం, దార్శనికత మరియు కొత్తదాన్ని సృష్టించాలనే బలమైన కోరికతో ముందుకు సాగడం చూసి ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, కొత్త తరం పట్ల తన వ్యక్తిగత గర్వం మరియు విశ్వాసాన్ని ఆయన పంచుకున్నారు.

సభలో ప్రసంగించిన సుధేష్ణ సేన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికత యువత సాధికారత, జాతి నిర్మాణంపై కేంద్రీకృతమై ఉందని పేర్కొన్నారు. విక్షిత్ భారత్ 2047 పునాది మన యువత నైపుణ్యాలు, ప్రతిభ మరియు అంకితభావంపై ఆధారపడి ఉంది. ఉపాధి కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలనే ప్రధానమంత్రి నిబద్ధతలో రోజ్‌గార్ మేళాలను నిర్వహించడం ఒక కీలక భాగం. ఈ రోజ్‌గార్ మేళాలు ఉద్యోగాలను అందించడం మాత్రమే కాదు, యువతకు సాధికారత కల్పించడం మరియు దేశాభివృద్ధికి వారిని చురుకైన సహకారులుగా చేయడం గురించి అని ఆమె పేర్కొన్నారు. ఈ చొరవ ద్వారా, యువతకు ఎదగడానికి, సేవ చేయడానికి అవకాశాలు కల్పించబడుతున్నాయి. మరియు విక్షిత్ భారత్ భవిష్యత్తును రూపొందిస్తాయని ఆమె జోడించారు.

# ఏపీ ప్రభుత్వం ఫీజు రియంబర్స్ మెంట్ కోసం రూ.600 కోట్లు విడుదల

**గుంటూరు, మేజర్ న్యూస్ :**

ఏపీ ప్రభుత్వం ఫీజు రియంబర్స్ మెంట్ కోసం రూ. 600 కోట్లను విడుదల చేసింది. 2024-25 సంవత్సరానికి గాను అదనపు మొత్తం విడుదల చేశామని విద్యాశాఖ ఈ మేరకు శనివారం ప్రకటన చేసింది. ఇప్పటికే మొదటి విడతగా రూ. 788 కోట్లు విడుదల చేశామని, మరో రూ. 400 కోట్లు విడుదల చేస్తామని విద్యాశాఖ స్పష్టం చేసింది. దశలవారిగా బకాయిలు అన్నీ చెల్లిస్తామని తెలిపింది. ఇదిలా ఉంటే మార్చిలోనూ విద్యాశాఖ రూ. 600 కోట్లు ఫీజు రియింబర్స్ మెంట్ నిధులు విడుదల చేసింది. రియింబర్స్ మెంట్ రాకపోవడంతో విద్యార్థులపై కాలేజీ యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే దశలవారీగా నిధులను విడుదల చేస్తున్నారు.






**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**
కేంద్రం ప్రభుత్వం ఇచ్చే రూ.6 వేలకు, రూ.11 వేలు కలిపి మన రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద మొత్తం రూ.20 వేలు రైతులకు అందిస్తోంది. అర్హత ఉండి... లబ్ధిదారుల జాబి తాలో పేరు లేని వారు కారణం తెలుసుకుని సంబంధిత పత్రాలు అందజేస్తే వ్యవసాయ శాఖ సిబ్బంది సరిచేస్తారు.. రైతు సేవా కేంద్రాల్లో జాబితాలు ప్రదర్శించారు. రైతులు వాటిని పరిశీలించి అప్రమత్తం కావాల్సిన అవసరం ఉంది. లేనట్లయితే నష్టపోయే ప్రమాదం వుంది... వాట్సాప్ ద్వారా తనిఖీ చేసుకునే అవకాశాన్ని కూడా ప్రభుత్వం కల్పించింది. ఇందుకోసం రైతులు మన మిత్ర (95523 00009) నెంబర్ కి హాయ్ అని సందేశం పంపిస్తే, సేవలను ఎంచుకోండి అని వస్తుంది, మీరు అందులో మొదటి వరసలో ఉండే అన్నదాత సుఖీభవ పై క్లిక్ చేసి ఆధార్ నెంబర్ నమోదు చేయాలి, వెంటనే లబ్ధిదారుని పేరు తండ్రి పేరు గ్రామం, మండలం మొదలగు సమాచారం వస్తుంది, అందులో మీరు అర్హుల అనర్హుల అని కూడా వస్తుంది. అనర్హులైతే అందుకు కారణం కూడా వస్తుంది. మీ ఈ కేవైసీ పూర్తయిందా లేదా అనే వివరాలు కూడా వస్తాయి.

అర్హత ఉన్న ప్రతి రైతుకు సాయం అందించాలన్న లక్ష్యంతో గ్రీవెన్స్ అవకాశం కల్పించింది. భూ యజమానులతో పాటు కౌలు రైతులకు సాయం అందించనున్నారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తున్నారు. ప్రధానంగా ఎదురవుతున్న సమస్యలకు పరిష్కారాలు ఇలా ఉన్నాయి.

**సమస్యలు.. పరిష్కార మార్గం**

- భూమి లేని బీసీ, ఎస్సీ, ఎస్టీ కౌలు రైతులు, కౌలు గుర్తింపు కార్డులు పొందాలి. ఖరీఫ్ ర పంటలో వివరాలు నమోదు చేసుకోవాలి. అర్హత ఉన్న వారికి రూ.20 వేలు సాయాన్ని మూడు విడతల్లో అందజేస్తారు.
- డి-పట్టాదారులు అసైన్డ్ భూములు, ఇనాం భూములు సాగు చేసేవారందరూ పథకానికి అర్హులే. పటుంబంలో ఒకరు మాత్రమే పథకానికి అర్హులు. ఒకే కుటుంబం నుంచి విడిపోయి వేరుగా ఉన్నట్లయితే గ్రామ, వార్డు సచివాలయాల్లో కుటుంబ సర్వేలో వేరు చేయించుకోవాలి.
- రైతు సేవా కేంద్రాల్లో గ్రీవెన్స్ లు దరఖాస్తు చేసుకోవాలి.
- వెబ్ ల్యాండ్ లో రైతు ఆధార్ నంబరు తప్పుగా అనుసంధానం చేసి ఉంటే రెవెన్యూ సిబ్బందిని సంప్రదించి సరైన ఆధార్ నంబరును అనుసంధానం చేయించుకోవాలి.
- వెబ్ ల్యాండ్ లో ఆధార్ తో జత కాలేదని గుర్తించినా.. చని పోయిన వారి భూమి మ్యూటేషన్ జరగకపోయినా, వెబ్ ల్యాండ్ కు సంబంధించిన కారణాలు ఏమైనా ఉంటే వీఆర్వో, తహసీల్దారు ద్వారా సరిచేసుకోవాలి.
- అనంతరం రైతు సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలి.
- అటవీ భూమి సాగుదారులు.. గిరి భూమి పోర్టల్లో సమస్యలు ఉంటే గిరిజన సంక్షేమ శాఖకు దరఖాస్తు చేసుకోవాలి, ఆధార్ తప్పుగా నమోదైనా మ్యూటేషన్ కోసం పీఓను సంప్రదించి సరిచేసుకోవాలి.
- రైతుల పేర్లు పరిశీలనలోకి రాలేదంటే వారి భూమి రెవెన్యూ వెబ్సైంట్లో ఆధార్లో అతకాలేదని గుర్తించాలి, రెవెన్యూ అధికారిని సంప్రదించి ఆధార్ను వెబ్ ల్యాండ్ రికార్డులతో అనుసంధానం చేసుకుని అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకానికి దరఖాస్తు చేసుకోవాలి.
- దేవాదాయ భూముల్లో సాగు చేస్తున్న వారిని కౌలు రైతుల కింద గుర్తించి పెట్టుబడి సాయం అందిస్తారు.

**మన గుంటూరు జిల్లాలో:** జిల్లా వ్యాప్తంగా 2,64,566 మంది రైతులు ఉండగా 2,21,317 మంది రైతులకు ఈ కైవైసీ పూర్తయింది. మిగిలిన రైతులకు వివిధ కారణాలతో ఈ కేవైసీ కాలేదు. అన్నదాత సుఖీభవ పథకానికి అర్హత ఉండి పేరు లేదని భావిస్తే సదరు రైతు ఆర్టీతోపాటు అవసరమైన పత్రాలను రైతు సేవా కేంద్రాల్లో సమర్పించాలి. ఈ నెల 13 వరకు ఫిర్యాదుకు అవకాశం వుంది.వ్యవసాయఅ ధికారి టెక్నికల్ వారి నెంబర్ 8331056914 నకు కాల్ చేసి సందేహాములను నివృత్తి చేసుకొనవచ్చునీ జిల్లా వ్యవసాయ శాఖ సంచాలకులు చెప్పారు.

## డ్రైన్ల నిర్మాణం కోసం ఆక్రమణలు తొలగించండి: నగర కమిషనర్ ఆఫీస్



**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్:** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనుల్లో భాగంగా డ్రైన్ నిర్మాణాలు జరుగుతున్న ప్రాంతాల్లో పట్టణ ప్రణాళిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఆక్రమణలను పూర్తిగా తొలగించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కమిషనర్ చుట్ట గుంట జంక్షన్ నుండి పీకలవాగు వరకు జరుగుతున్న డ్రైన్ నిర్మాణ పనులను, చౌడవరం, జూనం చుందూరు తదితర ప్రాంతాల్లో అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రధానంగా రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో ఆక్రమణల వలన పనుల్లో జాప్యం జరుగుతుందని, పట్టణ ప్రణాళిక అధికారులు ఆయా ప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. చుట్టగుంట జంక్షన్ నుండి పీకల వాగు వరకు చేపడుతున్నమేజర్ డ్రైన్ చాలా కీలకమని, మాస్టర్ ప్లాన్ మేరకు ఆక్రమణలు పూర్తిగా తొలగించి పనులు చేపట్టాలని ఆదేశించారు. జూనం చుందూరు, చౌడవరంల్లో పర్యటించి, జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి, పనులను వేగవంతం చేయాలన్నారు. చుందూరులో స్థానిక హిందూ శ్మశానవాటికలో ప్రహరీ, వాష్ మెన్ రూమ్, దహనవాటిక నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేసినందున వాటిని తదుపరి ఆమోదానికి పంపాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శివారు ప్రాంతాల్లో పారిశుధ్య సమస్యల పై ఫిర్యాదులు అందుతున్నాయని, ఆయా ప్రాంతాలలో పారిశుధ్య పనులకు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. పర్యటనలో డిఈఈలు వెంకటరమణ, సతీష్, ఏసిపి వెంకటేశ్వర్లు, ఎస్ఎస్ రాజేష్, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# గుంటూరులో ట్రాఫిక్ నియంత్రణపై పోలీసులు ప్రత్యేక చర్యలు

- పోలీసులకు పలు సూచనలు చేసిన ట్రాఫిక్ డీఎస్పీ ఎం రమేష్
- పలుచోట్ల రోడ్డు మార్జిన్లో చిరు వ్యాపారులు అడ్డు

**గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలోని ట్రాఫిక్ నిర్వహణ మరింత సమర్థవంతంగా సాగేందుకు, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ విభాగం ప్రత్యేక చర్యలు చేపట్టింది . ఈ క్రమంలో ట్రాఫిక్ డిఎస్పీ ఎం. రమేష్ నగరంలోని ప్రధాన ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించి, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించారు, దీనిపై సంబంధిత అధికారులకు తగు సూచనలు ఇచ్చారు ఇందులో భాగంగా తీసుకున్న ముఖ్యమైన చర్యలను శనివారం పోలీసులు వెల్లడించారు

**ఆర్టీసీ బస్టాండ్, గుంటూరు:**
ఇన్‌గేట్ వద్ద ఆటోలు, కార్లు రోడ్లపై పార్క్ చేయడం, ఓల్డ్ క్లబ్ రోడ్ 60 అడుగుల రోడ్డులపై వాహనాల కలయిక వల్ల ట్రాఫిక్ జామ్ అవుతున్నట్లు గుర్తించారు
ఈ సమస్య పరిష్కారానికి రోడ్డు పక్కన పార్కింగ్ ఏర్పాట్లు, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ఎస్సై రవీంద్రబాబుకి సూచించారు.

**ఆర్కేటీ సెంటర్ , హిమని సెంటర్:** ఆర్కేటీ సెంటర్ పరిధిలో ఆటోలు, చిరు వ్యాపారుల వాహనాలు రోడ్లపై అడ్డదిడ్డంగా పార్క్ చేయడం గుర్తించారు. . ట్రాఫిక్



నిరంతరంగా సాగేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, హిమని సెంటర్ పరిధిలో తోపుడు బండ్లను తొలగించాలని ఆర్ఎస్ఐ మదన్ మోహన్ నీ ఆదేశించారు. అలాగే మునిసిపల్ కార్యాలయం ఎదుట రోడ్లపై ఉన్న నిర్మాణ సామగ్రిని (ఇసుక, గ్రావెల్) వెంటనే తొలగించాలని సూచించారు..శంకర్ విలాస్ ఫ్లైఓవర్ పరిధి **(బ్రాడీపేట, అరుండల్పేట):** ఫ్లైఓవర్ నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా డైవర్షన్లు, వన్ వే ఏర్పాటు చేసి, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకోవాలని ఎస్సై బి. సాంబశివరావు నాయక్ కి బాధ్యత అప్పగించారు.

**పట్టాభిపురం - స్వామి థియేటర్ వద్ద:** డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ వాటర్ పైప్‌లైన్ మరమ్మత్తుల కారణంగా ఏర్పడుతున్న అంతరాయాన్ని నివారించేందుకు, పునరావృత సమస్యలు లేకుండా స్థిరమైన పరిష్కారం కోసం ఎస్సై శ్రీహరి కి సూచనలు ఇచ్చారు.

**చుట్టుగుంట ప్రాంతం:** డివైడర్ ఏర్పాటుతో పాటు, వ్యాపారులు అక్రమంగా వాహనాలను షాపుల ఎదుట నిలిపే పరిస్థితుల వల్ల తీవ్ర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడినట్లు గుర్తించారు ఆ ప్రాంతంలోని అన్ని అడ్డంకులను తొలగించి, వాహనాల ఫ్రీ ఫ్లో కోసం తగు ఏర్పాట్లు చేయాలని ఎస్సై టీ. నరేంద్రకుమార్ కి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు ఈ చర్యలన్నింటిని అమలులో పెట్టి నగరంలోని ట్రాఫిక్ ప్రవాహం నిరంతరాయంగా కొనసాగేందుకు ట్రాఫిక్ పోలీసులు కృషి చేస్తున్నారు. ప్రజల సహకారంతో నగర ట్రాఫిక్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు పూర్తి నిబద్ధతతో ముందడుగులు వేస్తున్నట్లు ట్రాఫిక్ డీఎస్పీ రమేష్ చెప్పారు.

## సీఎంఆర్ఎఫ్ .. పేదల సంజీవని

**గుంటూరు, మేజర్ న్యూస్:** సీఎం రిలీఫ్ ఫండ్ పేదల సంజీవని అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. శనివారం గుంటూరు శాసనసభ్యుల వారి కార్యాలయంలో ముగ్గురికి రూ.2 లక్షల విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే నసీర్ చేతుల మీదుగా అందజేశారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఊదా కార్తీక్ కుమార్ రెడ్డి, ఏనుగంటి సుబ్బులు, పడాల మురళి అనారోగ్యానికి గురికావడంతో ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్ళి చికిత్స తీసుకున్నారు. వైద్యానికి సంబంధించి అప్పులు కావడంతో తమను ఆదుకోవాలని ఎమ్మెల్యే నసీర్ ను



సంప్రదించారు. వారి ఆర్థిక పరిస్థితులు పరిశీలించిన ఎమ్మెల్యే నసీర్ వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించారు. అనంతరం ఇదా కార్తీక్ కుమార్ రెడ్డికి రూ.52,786, ఏనుగంటి సుబ్బులుకుకు రూ.75,300 పదాల మురళికి రూ70 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు చేయించారు. ఈ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే వరి కార్యాలయంలో లబ్ధిదారులకు నసీర్ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటి వరకు రూ.3 కోట్ల విలువచేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశామని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రజలకు తాము ఎల్లప్పుడూ అండగా నిలబడతామని ఆయన హామీ ఇచ్చారు.